## రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఖమ్మంలో ట్రాఫిక్ ఆంక్షలు : ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త : ఈనెల 18వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు ఖమ్మంలో ట్రాఫిక్ మళ్లింపు ఆంక్షలు అమలులో ఉంటాయని ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు తెలిపారు. కావున వాహన ప్రయాణికులు ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపును దృష్టిలో పెట్టుకుని పోలీసులు సూచించిన ప్రత్యామ్నాయ మార్గాలలో ప్రయాణించి తమ గమ్యస్థానానికి చేరుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా భారీ వాహనాలు, లారీలకు ఇబ్బందులు తలెత్తకుండా.. ట్రాఫిక్ సజావుగా వెళ్లే వరకు హోల్డింగ్ పాయింట్లలో నిలుపుకోవాలని సూచించారు.

5లో

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 17 జనవరి 2026 16 పేజీలు

# మాటంటే మాటే పొంగులేటిది..!



- సీఎం రాకతో మారనున్న పాలేరు ముఖచిత్రం
- పాలేరు అభివృద్ధికి కోట్ల రూపాయలను వెచ్చించిన ప్రభుత్వం
- రేపు పాలేరులో పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన చేయనున్నసీఎం

2లో

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం : రాజకీయాలలో ఉన్నప్పుడు ఎన్నికలు వచ్చిన సందర్భాలలో హామీలు ఇవ్వడం రాజకీయ నాయకులకు పరిపాటిగా ఉంటుంది. కానీ ఎన్నికల అనంతరం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో చిత్తశుద్ధి ఉండదు కానీ పొంగులేటి విషయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటాడనే నానుడి ఉన్నది. ఇది 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి పునాదిరాయి వేయడం వలన మరోసారి స్పష్టంగా ప్రజలకు తెలుస్తొంది. పాలేరు ఎమ్మెల్యే,రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరులో తన మార్కును చూపిస్తున్నారు. తెలంగాణ క్యాబినెట్లో నెంబర్ టూగా చలామణి అవుతున్న పొంగులేటి తనదైన శైలిలో తన నియోజకవర్గంలో అభివృదిలో దూసుకపోతున్నారు. ఇప్పటికే పాలేరు నియోజకవర్గంలో కూసుమంచి, తిరుమల పాలెం, నేలకొండపల్లి. ఖమ్మం రూరల్ మండలాల్లో కోట్ల రూపాయలతో పలు రకాల అభివృద్ధి పనులను చేపట్టారు. పలు అభివృద్ధి పనులలో ఖమ్మం జిల్లాలోని పాలేరు ముందంజలో ఉన్నది. ఇది ఎలా ఉండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తన నియోజకవర్గానికి తీసుక వచ్చి వేలకోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో జరుగుతున్న పలు కార్యక్రమాలకు హాజరవుతున్న సీఎం రేవంత్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలంలో పలు అభివృద్ధి పథకాలకు శంఖుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

## మధిర అభివృద్ధి ఫలాలు భావితరాలకు అందిస్తాం

మధిర అభివృద్ధికి నిధుల వరద
రూ.140 కోట్లతో పనులకు నిధులు మంజూరు
వర్తక వ్యాపార వర్గాలకు బాసటగా నిలుస్తూ
ప్రజలతో సంక్రాంతి వేడుకలతో మమేకమైన డిప్యూటీ సీఎం



2లో

మధిర జనవరి 16 ప్రభాత వార్త మధిర ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా సమగ్రాభివృద్ధి దిశగా పనిచేస్తున్నామని డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకొని మూడు రోజులపాటు మధిరలో ప్రజలతో పార్టీ శ్రేణులతో మమేకమై ఆయన ప్రజల మధ్యనే వేడుకలను జరుపుకున్నారు. ప్రధానంగా మధిర నియోజకవర్గ కేంద్రాన్ని అంతర్రాష్ట్ర సరిహద్దు పట్టణంగా మోడల్ నియోజకవర్గ కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తన వ్యూహాత్మక ప్రణాళిక ప్రతిపాదనలకు కార్యరూపం తీసుకోవచ్చే విధంగా నిధుల కేటాయింపు చేస్తున్నారు. అంతర్గత రహదారుల నిర్మాణాలకు సంబంధించి ప్రత్యేకంగా 15 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భూమి పూజలు చేశారు.



- చారిత్రిక ఘటనలో భాగస్వాములు కండి
- మా నినాదాలే పరిపాలనా నిర్ణయాలు
- స్వేచ్ఛను హరిస్తున్న కేంద్ర పాలకులు
- మీడియా సమావేశంలో కూనంనేని

# దేశ సంపద రక్షణలో కమ్యూనిస్టులు

2లో

ఖమ్మం టౌన్ ప్రభాతవార్త: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో జరిగే సభ చరిత్రలో నిలిచిపోనుందని, ఈ చారిత్రిక ఘటనలో ప్రజలు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఖమ్మం ఎస్ఆర్అండ్బిఎన్ఆర్ కళాశాల మైదానంలో జరిగే సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా తో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్రెడ్డి హాజరుకానున్నారని ఆయన తెలిపారు. శుక్రవారం స్థానిక గిరిప్రసాద్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ఖమ్మం సభ కమ్యూనిస్టుల పురోగమనానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదపడుతుందన్నారు.

## తల్లాడలో గోదా దేవి కళ్యాణం

తల్లాడ, జనవరి 16, ప్రభాతవార్త

తల్లాడలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మున్నూరు కాపు సంఘం



ఆధ్వర్యంలో గోదా దేవి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు దాశరశెట్టి శ్రీనివాసరావు, చలమల రాధాకృష్ణమూర్తి, కంభంపాటి కాలేశ్వరరావు, కోటగిరి రాధ, యాసా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శత వసంతాల సభకు భారీగా తరలి రండి

### సిపిఐ జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు పుచ్చకాయల శ్రీనివాసరావు పిలుపు

కామేపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:

శతవసంతాలు పూర్తి చేసుకున్న బడుగు బలహీన వర్గాల ఏకైక పార్టీ భారత క మ్యూనిస్టు పార్టీ అని సిపిఐ రైతు సం ఘం జిల్లా ఉపాధ్యక్షులు పుచ్చకాయల శ్రీనివాసరావు స్పష్టం చేశారు.కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామంలో శుక్ర వారం ఆయన మాట్లాడుతూ సిపిఐ శతవసంతాల ముగింపు బహిరంగ సభ ఈనెల 18వ ఖమ్మం నగరంలో నిర్వహిస్తు న్న నేపథ్యంలో



బహిరంగ సభను విజయ వంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలు పునిచ్చారు.1925 కాన్పూర్లో ఆవిర్భవించి నేటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకు న్న ఏకైక పార్టీ సిపిఐ నే అన్నారు.పేదలు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ విద్యార్థి యువజన కార్మిక రైతు ప్రజా కళాకారులను సంఘాలను నిర్మించి ప్రజలను చైతన్యపరిచిన పార్టీ సిపిఐ ని అన్నారు.ఈ సభను విజయవంతం చేసేం దుకు రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కామేపల్లి,కారేపల్లి మండలాల తో పాటు జిల్లా నలుమూలల నుండి వేలాది మంది కార్యకర్తలు భారీగా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.లక్షలాది ఎకరాలు పేదలకు పంచి పోరాటాలకు అంకురార్పణ చేసిన పార్టీ సిపిఐ ని ఈ సందర్భంగా పునరుద్ఘాటిం చారు.

## వ్యక్తిగల్లంతు

వైరా రూరల్ జనవరి 16 ప్రభాతవార్త



వైరా మండలం గన్నవరం గ్రామం సమీపంలోని జాలిముడి ప్రాజెక్టు బ్రిడ్జి పై బైక్ పై ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు జారిపడి షేక్ నాగుల మీరా (32) అనే వ్యక్తి నీటిలో గల్లంతు అయ్యాడు బైక్ స్టాండ్ వేయబోయి ప్రమాదవశాత్తు జారిపడ్డాడని తెలుస్తోంది ఈ ఘటన స్థలానికి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ వెళ్లి ఎస్సై పి రామారావు గాలింపు చర్యలు చేపట్టారు

## వ్యవసాయ కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన కామేపల్లి ఎస్సై శ్రీకాంత్

కామేపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ను కామే పల్లి ఎస్సై పి.శ్రీకాంత్ శుక్రవారం ఆవిష్క రించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బాధావత్ శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్య దర్శి ఆమంచి అంజయ్య మాట్లాడుతూ కార్మికుల చట్టాలను కేంద్ర ప్రభుత్వం కొత్త కొత్త జీవోలతో కార్మిక వర్గాన్ని అవస్థల పా లు చేస్తుందన్నారు.2025 మహాత్మా గాం ధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకా న్ని ఆనాటి ప్రభుత్వం వామపక్ష పార్టీలతో చర్చించి తీసుకువచ్చిందని ఆ పథకం పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుం దని తెలిపారు.ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ఆ పథకాన్ని నీరుగార్చి వంద రోజుల



పని అని 70,80 రోజుల పని చేయించి వంద రోజులు పూర్తి అయినాయని సక్రమంగా పని చూపించని పరిస్థితి ఉందని అన్నారు.అయినా మహాత్మా గాంధీ గ్రామీ ణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి వి బిజీ రాంజీ అనే పేరుని తీసుకొచ్చి ఈ చట్టాన్ని నిర్వర్యం చేయాలని బిజెపి ప్రభుత్వం గతంలో మహాత్మా గాంధీని చంపినట్టు ఈ చట్టాన్ని కూడా మహాత్మా గాంధీ పేర్లేకుండా చేయాలని మోడీ ప్ర భుత్వం చేస్తుందని వారు విమర్శించారు. మహాత్మా గాంధీ ప్రపంచానికే వన్నెతెచ్చిన నాయకుడుగా ఉండేవాడు అటువంటి నాయకుడి పేరు లేకుండా ఎవరికి తెల వని నాయకుడి పేరు పెట్టి ఈ చట్టాన్ని రద్దు చేయాలని బిజెపి చూస్తుందని అన్నారు.గతంలో నాలుగు లేబర్ కోడ్ తీసుకొచ్చి రైతులను కార్మిక వర్గాన్ని నట్టేట ముంచిందని అట్లానే వ్యవసాయ కార్మికు ల పొట్టను కొట్టాలని చూస్తుందని అన్నా రు.ఈ కార్యక్రమంలో రై సంఘం నాయకు లు బాలకృష్ణ,వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఎస్కే హుస్సేన్,చిన్న పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## సింగరేణి క్వార్టర్స్‌లో చోరీబంగారు, వెండి, నగదు అపహరణ

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

ఇల్లందు, జనవరి 16 ప్రభాతవార్త:

సింగరేణి కంపెనీ ఇల్లందు ఏరియాలోని జెకే కాలనీ కార్మిక వాడలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ధైర్యంగా చోరీ ఘటన స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. దొంగలు ప్రధాన ద్వారాలను ధ్వంసం చేసి ఇళ్లలోకి చొరబడి విలువైన ఆభరణాలు, నగదును అపహరించారు.బాధితుడు



జి. దళ్ సింగ్ కోయగూడెం ఓపెన్ కాస్ట్ జనరల్ అసిస్టెంట్‌గా సింగరేణిలో విధులు నిర్వహిస్తున్నారు. పండుగ సందర్భంగా ఆయన స్వస్థలానికి వెళ్లినసమయంలో శుక్రవారం ఉదయం సుమారు 3 గంటల సమయంలోదొంగలు ఎస్టి217 క్వార్టర్స్ ప్రధాదోర్‌ను బలవంతంగా తెరిచి లోపలికి ప్రవేశించారు. ఇంట్లో ఉన్న బీరువాను కూడాధ్వంసం చేసి అందులో ఉంచిన 2.2 తులాల బంగారు చైన్లు, సుమారు 32 తులాల వెండి పట్టీలు, రూ.53 వేల నగదును దొంగలు తీసుకెళ్లారు.అదే సమయంలో పక్కనే ఉన్న ఎస్టి216 క్వార్టర్స్‌లోనూ దొంగలు వెనుక ద్వారాన్ని బలవంతంగా తెరిచి లోపలికి చొరబడ్డారు. అయితే ఇంట్లోని వారు కేకలు వేయడంతో గట్టి గొంతు విని భయపడిన దొంగలు మిగిలిన వస్తువులు తీసుకోకుండానేపరారయ్యారని స్థానికులుతెలిపారు.ఘటనా స్థలాన్ని ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ స్వయంగా సందర్శించి వివరాలు సేకరించారు. బాధితుడు దళ్ సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దొంగలను గుర్తించి త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు హామీ ఇచ్చారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లోని సామాగ్రి దగ్ధం

### 21 ఫిట్ బస్తీ లో అగ్నిప్రమాదం

ఇల్లందుఅర్బన్, జనవరి 16, ప్రభాతవార్త:

ఇల్లందు మండలం 21 ఫీట్ విజయలక్ష్మి నగర్ పంచాయతీ సింగరేణి కోటర్స్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లో మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా చెల్లి ఎగిరి మంటలతో ఇంట్లోని సామాగ్రి అగ్నికి ఆహుతి అయింది. ఇంట్లోని మంచాలు బీరువాలోని విలువైన సర్టిఫికెట్లు సామాగ్రి మొత్తం అగ్నికి బూడిదైంది. విషయం తెలుసుకున్న సర్పంచ్ చందావత్ రమేష్ సంఘటన స్థలానికి చేరుకుని వెంటనే ఫైర్ అధికారులకు సమాచారం అందించి కొంతమేరకు మంటలను అదుపు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చందావత్ రమేష్ బాబు మాట్లాడుతూ క్వార్టర్స్ లో నివసించేవారు తప్పనిసరిగా ఎం సి బి లు ఏర్పాటు చేసుకోవాలని వాటి వల్ల అగ్ని ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు.



## పాల్వంచ కనకదుర్గ బార్ ఎదుట వ్యక్తి మృతి.

### మద్యం మత్తులో హార్ట్ స్ట్రోక్‌తో మృతి చెందినట్టు అనుమానం.

### భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు.

పాల్వంచ టౌన్, జనవరి 16 ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణ పరిధిలోని కనకదుర్గ బార్ ఎదుట ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఈ ఘటనపై మృతుడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. లక్ష్మీదేవిపల్లి,ప్రశాంతి నగర్‌కు చెందిన తెలకలపల్లి సమ్మయ్య (45) పాత ఇనుము వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవాడు.గత కొంతకాలంగా మద్యం సేవకు బానిసై ఉన్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ నెల 11వ తేదీ సాయంత్రం వ్యాపారానికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన సమ్మయ్య తిరిగి ఇంటికి రాలేదు.ఈ క్రమంలో జనవరి 15, 2026 రాత్రి వాట్సాప్ గ్రూప్‌లో సమ్మయ్య ఫోటోతో పాటు ఆయన పాల్వంచ కనకదుర్గ బార్ ఎదుట మృతి చెందినట్టు సమాచారం అందింది.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే పాల్వంచకు చేరుకుని బార్‌లో పనిచేస్తున్న విస్సాంపల్లి మధును వివరాలు అడగగా, 13 012026 రాత్రి సుమారు 7 గంటల సమయంలో సమ్మయ్య అధికంగా మద్యం సేవించి హార్ట్ స్ట్రోక్‌తో మృతి చెందినట్టు తెలిపినట్లు భార్య



ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతదేహాన్ని పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ గదిలో భద్రపరిచినట్లు సమాచారం.ఈ ఘటన గురించి కుటుంబానికి ఆలస్యంగా తెలియడంతో శుక్రవారం నాడు పాల్వంచ పోలీస్ స్టేషన్లో భార్య తెలకలపల్లి భాగ్య ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, మృతిపై విచారణ చేపట్టినట్లు తెలిపారు.

## వేరు వేరు రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి.. ఇద్దరికి గాయాలు.

పెనుబల్లి, జనవరి 16, ప్రభాతవా

పెనుబల్లి మండలంలో శుక్రవారం జరిగిన వేరు వేరు రోడ్డు ప్రమాదాల్లో ఒకరు మృత్యువాత చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామం వద్ద శుక్రవారం ఉదయం గుర్తు తెలియని కంటైనర్ వాహనం బైక్ ని ఢీ కొట్టడంతో బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరిలో ఒకరికి స్వల్ప గాయాలు కాగా మరో వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వ్యక్తి పెనుబల్లి గ్రామానికి చెందిన మారుతి నారాయణ గా గుర్తించారు. సత్తుపల్లిలో తన కుమార్తె వద్దకు వెళుతుండగా ప్రమాదం చోటుచేసుకుంది. తీవ్రంగా గాయపడిన నారాయణను పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ప్రాథమిక వైద్యం చేసి అరగంటసేపు పైగా సిపిఆర్ చేసి ప్రయత్నించిన ఫలితం దక్క లేదు. నారాయణ మృతితో పెనుబల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అలాగే తుమ్మలపల్లి గ్రామ శివారులో వియ్యం బంజర వైపు వస్తున్న కారుని ఎదురుగా బైక్ ఢీకొట్టడంతో బైక్ పై వెళుతున్న మండాల పాడు గ్రామానికి చెందిన సన్నల మాహేశ్వరావుకి తీవ్ర గాయాలయ్యాయి. ఘటనా స్థలికి చేరుకున్న వియం బంజర్ పోలీసులు పోలీసు వాహనంలో ఉటాహుటిన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలపై వియ్యం బంజర ఎస్సై కే వెంకటేష్ ఘటన స్థలాలను పరిశీలించి విచారణ చేపట్టారు.

# రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలి

**- సిఐ నాగరాజు, ఎంవిఐ వెంకట పుల్లయ్య**






**భద్రాచలం క్రైం, ప్రభాతవార్త :** రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని భద్రాచలం పట్టణం సీఐ నాగరాజు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య అన్నారు. శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎరివ్ ఎలైవ్ క్యాంపెయిన్ 2026 కార్యక్రమాన్ని బస్టాండ్ ఆవరణలో కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా భారీ వాహనాలకు డేంజర్ రెడ్ రేడియం స్టిక్కర్ లను అంటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆర్టీసీ డ్రైవర్లు రోడ్డు మీద తమ వాహనాలను వ్యతిరేక దిశలో నడిపి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు. వాహనాన్ని నడిపే డ్రైవర్లు కంటి చూపుపై ఆశ్రద్ధ చూపవద్దని దగ్గర చూపు, దూరపు చూపు లోపాలు ఉంటే కంటి వైద్యులనుసంప్రదించాలని కోరారు. డ్రైవర్లకు కంటి చూపు బాగా ఉంటేనే ప్రయాణికులను వారిగమ్యాలకు సురక్షితంగా చేర్చి, మీరు కూడా మీ కుటుంబాన్ని కలుసుకుని సంతోషంగా ఉంటారని తెలిపారు. డ్రైవర్లు సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని వారు డ్రంక్ అండ్ డ్రైవ్లో దొరికితే శిక్ష తప్పదని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం 20 నుండి 30 సంవత్సరాల లోపు వారే అధిక శాతం మృతువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడిపితే చట్టరీత్యా శిక్షణ తప్పవని హెచ్చరించారు. నిరంతరం జాతీయ రహదారిపై పోలీసుల నిఘా ఉంటుందని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు నిరక్ష్యం, అతివేగం తగదని, వాహనాలు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేరాలన్నారు. అనంతరం వాహన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం జంగయ్య, ట్రాఫిక్ ఎస్ ఐ తిరుపతి, పట్టణ ఎస్ఐ శ్యాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## నయనానందకరం రామయ్య విశ్వరూప సేవ కార్యం

**- కేవలం భద్రాద్రి దేవస్థానంలోనే ఈ క్రతువు జరగడం విశేషం**

**- ప్రత్యేక ప్రసాదంగా కదంబం నివేదన**



**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచల పుణ్యక్షేత్రానికి ప్రత్యేకం విశ్వరూప సేవ. ఈ సేవను శుక్రవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థా నం ఆవరణ లో అర్చక స్వాములు వైభవ్ పేపర్ నిర్వహించారు. భద్రాచలంలో తప్ప మరే క్షేత్రంలో జరగని అరుదైన ఉత్సవం విశ్వరూప సేవ. ఈసమయంలో భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో ఉన్న అన్ని రకాల ఉత్సవ విగ్రహాలను ఒక చోట చేర్చి అలంకరించి ఏకారా ధన చేసే విశేషోత్సవం ఇది. ఇది వైకుంఠ ఏకాదశి వైభవాన్ని తలపించేలా ఈ ఉత్సవం నిత్యం జరిగే దర్బారు సేవను మహా దర్బారు సేవగా ఆచరి స్తారు. భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం విశ్వరూపసేవ (సకల దేవతా అలంకారం) నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి(ముక్కోటి) గత నెల 30న రాగా సరిగ్గా 16వ రోజున ద్వాదశి భద్రాద్రి రాముని సన్నిధిలో విశ్వరూప సేవ అనే ఉత్సవాన్ని నిర్వహిం చడం ఆనవాయితీ. వైకుంఠ ఏకాదశి తరువాత వచ్చే బహుళ ద్వాదశి ఘడియల్లో ఉత్సవమూర్తులన్నింటిని ఒకే చోట చేర్చి ఆరాధాన నిర్వహించడం భద్రాద్రి దేవస్థానంలో ప్రత్యేకత. రామాలయంలోని నిత్య కల్యాణ మండప వేదిక వద్ద ఇందుకోసం ప్రత్యేక అలంకరణలు, డిజైన్లతో ఏర్పాట్లు చేపట్టారు..



కాగా విశ్వరూప సేవ సమయంలో స్వామి వారికి సమర్పించే (ప్రత్యేక ప్రసాదం కదంబం)కు ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ ప్రసాదంను స్వామి వారికి నివేదన చేసి అనంతరం భక్తులకు పంపిణీ చేశారు.

# స్వీయ క్రమశిక్షణ ఉంటే రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చు

**- ఎస్ఐ మేడ ప్రసాద్**




**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని, ప్రతిఒక్కరూ రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని ఎస్ ఐ మేడ ప్రసాద్ అన్నారు. శుక్రవారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని అంజనాపురం గ్రామలో ఎస్ పి రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు హెల్మెట్ వినియోగం, సీట్ బెల్టు ప్రాధాన్యత, గోల్డెన్ అవర్, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించడంలో స్వీయక్రమశిక్షణ కలిగి ఉంటే ప్రమాదాలను చాలావరకు నియంత్రించవచ్చని, వీధుల్లో వాహనాలు నడిపే సమయంలో పోలీసులు ఉన్నా లేకపోయినా నియమ, నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి వాహనదారుడు పాటించి తమ ప్రాణ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు కూడా సహకరించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్లోడ్, ఓవర్స్పీడ్ వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరిస్తూ తమతో పాటు కుటుంబాన్ని గుర్తుంచుకుని వాహన డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులో అదనపు ఎస్ ఐ దేవ్ సింగ్, కానిస్టేబుల్స్ మంగీలాల్, వీరు, అంజనాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ బానవత్ నరసింహ నాయక్, వై ఎఫ్ సి హెచ్ వ్యవస్థాపకులు తేజవత్ జానకిరామ్ నాయక్, యువత గ్రామస్థులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చదువులపై దృష్టి సారించండి

**- డివిజన్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి**



**చర్ల, జనవరి 16 (ప్రభాతవార్త ):** విద్య పేదల జీవితాలలో వెలుగులను నింపుతాయని, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థితికి చేరుకోవాలని భద్రాచలం డివిజన్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బోరా పెద్దిరెడ్డి అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాపోలు ఆనంద భాస్కర్ జన్మదినం పురస్కరించుకొని పెద్దిరెడ్డి ఆద్వర్యంలో జన్మదిన వేడుకలు ఘణంగా జరిగాయి. ఈ సందర్భంగా చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయంకు 75 కేజీల బియ్యం, అంబేద్కర్ నగర్ కు చెందిన మానసిక వికలాంగురాలి కుటుంబానికి 25 కేజీల బియ్యం వితరణగా అందచేసారు. వనవాసీలో జరిగిన కార్యక్రమంలో పెద్దిరెడ్డి మాట్లాడారు. ఆనంద భాస్కర్ జన్మదినం సందర్భంగా వితరణను అందచేయడం సంతోషకరమని పేర్కొన్నారు. మారుమూల గ్రామాలకు చెందిన నిరుపేద విద్యార్దులకు వసతి కల్పించి వారి ఉన్నతికి వనవాసీ కృషిచేయడం అబినందనీయమని అన్నారు. ఇక ముందు కూడా సంస్దకు ఎటువంటి సహాయ సహకారాలను అందచేసేందుకు సిద్దమని పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాలు చదువుల ద్వారానే బాగు పడతాయని అన్నారు. నేడు మన కళ్లముందు అనేకమంది ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్దితిలో ఉన్నవారి అనేక ఉదాహరణలు ఉన్నాయని, ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వనవాసీ గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్ నర్సింహారావు మాట్లాడుతూ గిరిజనులలోని నిరుపేదలకు ప్రయోజనం కలిగించేందుకు వనవాసీ ఏర్పడ్డదని తెలిపారు. వారి అభ్యున్నతికి కృషి చేస్తూ జీవితాలలో మార్పు తెచ్చేందుకు ప్రయత్నం చేస్తోందని వెల్లడించారు. గిరిజన విద్యార్దులను ఉత్తములుగా తీర్చిదిద్ది సమాజానికి ఉపయోగపడేలా తయారు చేయడమే సంస్ద లక్ష్యమని పేర్కొన్నారు. సంస్ద ప్రభుత్వాల నుండి ఎటువంటి సహాయ సహకారాలను తీసుకోదని, కేవలం దాతల సహకారంతోనే నడుస్తుందని స్పష్టం చేసారు. ఇంతటి మహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్న సంస్దకు వెన్నుదన్నుగా నిలిచేందుకు మరింత మంది దాతలు ముందుకు వచ్చి పేద విద్యార్థుల చదువులకు వెన్నుదన్నుగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వనవాసీ కొమరం భీం విద్యార్ధి నిలయం అద్యక్షుడు తాటి పాపారావు, కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాధ్యక్షుడు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, కమిటీ సభ్యులు శివరాజు కిషోర్, లవన్ కుమార్ రెడ్డి, మద్ది లక్ష్మీ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## పిఆర్టియు టిఎస్ డైరీ2026 ఆవిష్కరణ

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :** టి ఆర్ టి యు టి ఎస్ 2026 డైరీని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు రావు ఆవిష్కరించారు,పిఆర్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పూణెం నరసయ్య , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కారంపూడి దశమ్ బాబు, దుమ్మగూడెం మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు దగ్గుపల్లి శ్రీనివాసరావు ,బోళ్ల. మల్లికార్జునరావు , వి.మంగయ్య ,ఎల్ .శివ ఎం .సత్య దాస్, పసుపులేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## నూతన సర్పంచ్ ప్రజా ప్రతినిధులకు సన్మానం



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** మండల పరిధిలోని నడికుడిగ్రామపంచాయతీ కార్యాలయం నందు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులను నడికుడి ఉద్యోగస్తుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ జగతి పాలమ్మ మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరిస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆమె అన్నారు ఉద్యోగస్తుల నుంచి కొమరం నాగయ్య మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి యువత చదువుపట్ల శ్రద్ధ కనపరచాలని, డ్రా పౌట్స్ లేకుండా చూడాలని, యువకులందరూ చెడు వ్యసనాల బారిన పడకుండా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉద్యోగస్తులు అపక ధర్మరాజు అపక శంకర్ , జగడి వెంకటేశ్వర్లు ,కొమరం వెంకటేష్ , ఉప సర్పంచ్ కొమరం రంజిత ,గ్రామ పెద్దలు కొమరం భద్రయ్య , అపక లక్ష్మయ్య రత్తమయ్య, రాముడు, సున్న వెంకటేష్, వార్డు సభ్యులు నాగేష్ గ అపక శ్రీనివాస్ తిరుపతి రావు, శారద మరియు గ్రామ యువతీ యువకులు పాల్గొన్నారు.

# గోకినపల్లిలో నేడు “మడమ తిప్పని మహా యోధుడు మచ్చవీరయ్య” పుస్తకావిష్కరణ

**ముదిగొండ ప్రభాతవార్త :** ముదిగొండ మండలం గోకినపల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు మచ్చవీరయ్య జీవన పోరాటాన్ని ప్రతిబింబించే ‘మడమ తిప్పని మహా యోధుడు మచ్చవీరయ్య అనే పుస్తకావిష్కరణ కార్యక్రమం నేడు ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు మచ్చా వీరయ్య-వెలగపూడి కృష్ణమూర్తి స్మారక కమిటీ కన్వీనర్ మచ్చా విద్యాసాగర్ తెలిపారు. ప్రముఖ రచయిత, సీనియర్ జర్నలిస్టు ఎన్. తిర్మల్ రచించిన ఈ పుస్తకాన్ని మచ్చవీరయ్య కుటుంబ సభ్యులు, ఆహ్వానిత అతిథులు ఆవిష్కరిస్తారని ఆయన వెల్లడించారు. మచ్చవీరయ్య వీరోచిత పోరాట చరిత్రను సమగ్రంగా ఆవిష్కరించేలా ఈ గ్రంథం రూపొందిందని తెలిపారు. ఖమ్మం ప్రాంత ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడి ప్రాణత్యాగం చేసిన మహాయోధుడిగా మచ్చవీరయ్యను ఆయన




స్మరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీపీఐ నాయకుడు భాగం హేమంత్‌రావు, సీపీఎం నాయకులు పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ నేత పోటు రంగారావు, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నేత పి. ప్రసాద్, జనవిజ్ఞాన వేదిక నేత మచ్చా సూర్యనారాయణ, చావా రమేష్, డి. రమేష్, మోడెమ్ వెంకన్న, రచయిత ఎన్. తిర్మల్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. కావున కవులు, రచయితలు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మచ్చా విద్యాసాగర్ విజ్ఞప్తి చేశారు.

# 18న సిపిఐ శత వసంతాల ఉత్సవ ముగింపు సభకు తరలిరండి

**- గొప్ప ప్రజా ప్రదర్శన, భారీ బహిరంగ సభ..**

**- సిపిఐ మండల కార్యదర్శి యంగల**

**బోనకల్, ప్రభాతవార్త :** భారతదేశంలో ఎర్రజెండా ఆవిర్భించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శత వసంతాల సిపిఐ ఉత్సవ ముగింపు సభను జనవరి 18న ఖమ్మంలోని ఎస్ఆర్ఎన్ బీజీఎన్ఆర్ ప్రాంగణంలో రాష్ట్ర పార్టీ ఘనంగా నిర్వహిస్తుందని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు తెలిపారు. ఈ ఉత్సవ ముగింపు సభ ను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఆకెన పవన్ తో కలిసి కలకోట, ముష్టికుంట్ల గ్రామాల్లో ముమ్మురంగా ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ భారత స్వాతంత్య ఉద్యమంలోనూ, కార్మిక ఉద్యమాల్లోనూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన సుదీర్ఘ పోరాటంలో సిపిఐ పాత్ర శ్లాఘనీయమన్నారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుండి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మలి దశ పోరాటం వరకు జరిగిన ఉద్యమాల్లో సిపిఐ చరిత్ర సువర్ణ అక్షరాలతో లిఖించబడిందనీ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాక అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికి పెట్టిందే పేరుగా నిలించిందని పేర్కొన్నారు. అటువంటి ఖమ్మం జిల్లాలోని బోనకల్ మండలం విప్లవాల ఖిల్లాగా ప్రసిద్ధి చెందిందని, ఈ బోనకల్ మండలంలోని ప్రతి గ్రామంలో కమ్యూనిస్టు వీరులున్నారన్నారు. నాటి నైజాం రజకార్లను ఎదుర్కొని దొరలను, జమీందార్లను, జగీంర్ దార్లను తరిమికొట్టిన చరిత్ర ఈ మండలంలోని ప్రతీ గ్రామానికి ఉందనీ అన్నారు.



సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన కామ్రేడ్ రావెళ్ల జానకిరామయ్య ఈ మండల వాసి కావడం గర్వించదగ్గ విషయమన్నారు. నాటి నుండి నేటి వరకు ప్రజల కోసం ప్రతి నిత్యం పోరాడుతూ, సమసమాజ స్థాపన కోసం పాటుపడుతున్న సిపిఐ శతవసంతాల ఉత్సవ ముగింపు సభను జనవరి 18న ఖమ్మంలోని ఎస్ ఆర్ ఎన్ బిజీఎన్ఆర్ ప్రాంగణంలో జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సభకు 40 దేశాల ప్రతినిధులు, సిపిఐ జాతీయ కార్యదర్శి డి రాజా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, అయ్యా రాష్ట్రాల కార్యదర్శులు, ప్రతినిధులు పాల్గొని ప్రసంగించనున్నారని తెలిపారు. ఈ ఉత్సవ ముగింపు సభకు ఊరు వాడ కదిలి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాసరావు, ఏఐకేఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు, ముష్టికుంట్ల శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, కలకోట శాఖ కార్యదర్శి యంగల పెద్ద రమేష్, బోయినపల్లి బసవయ్య, యూత్ నాయకులు యంగల గిరి, విద్యార్థి నాయకులు ఉజ్వల చరణ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# పెనుగంచిప్రోలు ఆలయంలో డిప్యూటీ సీఎం ప్రత్యేక పూజలు

- పనిచేసే ప్రతి ఒక్కరికి అండగా ఉంటా
- అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరవేసే బాధ్యత కార్యకర్తలదే
- పార్టీ శ్రేణుల విస్తృత సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**మధిర జనవరి 16 ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీగోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానికి విచ్చేసిన ఆయనకు తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్ చుంచు రమేష్ బాబు , ఆలయ మాజీ చైర్మన్ వాసిరెడ్డి బెనర్జీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేపాల మోహన్ రావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాడపునేని సత్యంబాబు, పాలకమండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ మర్యాదలతో వేద ఆశీర్వాదాన్ని అర్చకులు అందజేశారు. అనంతరం పెనుగంచిప్రోలు గ్రామ సమీపంలో మధిర మున్సిపాలిటీ మధిర మండల పరిధిలోని ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి సంక్రాంతి వేడుకల కార్యక్రమంలో పాల్గొన్నారు. మధిర నియోజకవర్గం మధిర పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులకు అందించేందుకు ప్రతి నాయకుడు కార్యకర్త బాధ్యతతో పనిచేయాలని ఆయన పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం ద్వారా ప్రతి వార్డులో గెలుపు సాధించేలా కష్టపడి పని చేయాలని కోరారు. పనిచేసే ప్రతి ఒక్క నాయకుని కార్యకర్తను గుర్తించడం జరుగుతుందని సముచిత స్థానాన్ని కల్పిస్తానన్నారు. ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని



ఎవరు ఎలా పనిచేస్తున్నారు. పార్టీ కోసం వాళ్లు చేస్తున్న కృషి ఏమిటో తనకు తెలుసునని ఆయన ఈ సందర్భంగా పలు అంశాలను ప్రస్తావిస్తూ పార్టీ శ్రేణుల్లో మనోధైర్యాన్ని నింపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కటి గ్రామస్థాయిలో వార్డు స్థాయిలో విస్తృత ప్రచారం చేయడం ద్వారా పార్టీ పురోభివృద్ధికి భవిష్యత్తు పార్టీ గెలుపుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. వ్యూహాత్మకంగా డిప్యూటీ సీఎం మూడు రోజులపాటు మధిరలో అన్ని వర్గాల ప్రజలతో పార్టీ శ్రేణులతో మమేకం కావడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. అలాగే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి నిధులను విడుదల చేయడం వర్తక వ్యాపార వర్గాలతో సమావేశాలు నిర్వహించడం ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన చేస్తున్న చేయబోతున్న పనులను వివరించడంతో ఆయా వర్గాలు హర్షం వ్యక్తం చేయడం గమనార్హం.

# గృహజ్యోతి వినియోగదారులకు డిప్యూటీ సీఎం సందేశం

**టేకులపల్లి జనవరి 16 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గృహ జ్యోతి విద్యుత్ వినియోగదారులకు నూతన సంవత్సర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ వ్యవసాయ గృహజ్యోతి విద్యుత్ వినియోగదారులకు పంపిన



కరపత్రాలను అందిస్తూ బొమ్మనపల్లి విద్యుత్ పరిధిలో ఉన్న ఉచిత వినియోగదారులకు ఏఈ పిండిపోలు బుజ్జి కన్నయ్య సందేశాన్ని అందించారు ఈ కార్యక్రమంలో ఎల్ఎం బి దేవ్ సింగ్, ఏఎల్ఎం పాషా, యాకుబ్ పాషా, ఎల్ఐ నాగుల్ మీరా, లచ్చు, ప్రవర్తన కుమార్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.




# నందీశ్వరునికి ప్రత్యేక పూజలు

**మధిర జనవరి 16 ప్రభాతవార్త:**



పట్టణంలో వైరా నది తీరాన వేంచేసి ఉన్న శ్రీ మహా మృత్యుంజయ స్వామి ఆలయంలో శుక్రవారం నందీశ్వరునికి ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు రాయప్రోలు వెంకట సత్యనారాయణ శర్మ నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరై నందీశ్వరునికి మృత్యుంజయ స్వామికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు.

# వార్డుల వారిగా పోలింగ్ కేంద్రంల తుది జాబితా విడుదల

**మధిర జనవరి 16 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్



జారీ చేసిన ఆదేశాల మేరకు మధిర మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులకు సంబంధించిన పోలింగ్ కేంద్రంల తుది జాబితా (వార్డుల వారిగా)ను షెడ్యూల్ ప్రకారం శుక్రవారం విడుదల చేశారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ ఈమెరకు ప్రతులను ఆఫీస్ నోటీస్ బోర్డ్ పై ఉంచారు. అలాగే ప్రతి వార్డు పరిధిలోని పోలింగ్ బూత్ ల వద్ద ప్రచురించడం జరిగినదని ఆయన తెలిపారు.

# తెదేపా ఆధ్వర్యంలో విజయవంతంగా ముగ్గుల పోటీలు

- విజేతలకు బహుమతులు అందించిన సర్పంచ్ భూక్యా భద్రు నాయక్
- అలరించిన చిన్నారుల నృత్యాలు

**బోనకల్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని స్టేషన్ రావినూతలలో గురువారం సంక్రాంతి పర్వదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు, తాడు గుంజు అట, మ్యూజికల్ చైర్, ఆటల పోటీలు విజయవంతంగా ముగిశాయి. పోటీలలో గెలుపొందిన విజేతలకు సర్పంచ్ భూక్య బద్రు నాయక్, 12వ వార్డ్ మెంబెర్ కట్టా శైలజ తెదేపా మండల అధ్యక్షుడు రావుట్ల, ప్రముఖ వ్యాపారవేత్త గుర్రం పూర్ణచంద్రరావులు బహుమతులు అందించారు. గెలుపోటములను పోరాటస్ఫూర్తితో చూడాలని సర్పంచ్ అన్నారు. అందరూ కలిసి మెలసి చేసుకునేది అసలైన పండగని రావుట్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు గుర్రం నరేష్, గంగూరి రాఘవరావు, తాటి బద్రి, మల్లెబోయిన శేఖర్, రాయపూడి శ్రీనివాసరావు, మరీదు పుల్లారావు, తూటిపల్లి శ్రీనివాసరావు, జిడుగు శ్రీనివాసరావు, చింతల లక్ష్మణ, ఆలేటి చంద్రయ్య మల్లెబోయిన రాములు, మహిళలు కనగాలా నిర్మల, చీపు పద్మ, మోర్ల పద్మ, తోట సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.



# వార్త కథనాలు భేష్

**- క్యాలెండర్ ఆవిష్కరించిన 2 టౌన్ సీఐ**

**రుద్రంపూర్, జనవరి 16 ప్రభాతవార్త:**

వార్తాపత్రికలో వచ్చే కథనాలు బాగుంటాయని మంచి మంచి కథనాలు ప్రచురిస్తున్న పత్రిక సేవలు బేష్ అని కొత్తగూడెం 2 టౌన్ సీఐ ప్రతాప్ అన్నారు. 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్సై తో కలిసి వార్తాపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వార్త రిపోర్టర్ శేఖర్, కృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి...

**- కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్...**

**లక్ష్మీ దేవిపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:**

అరైవ్ అలైవ్ - 2026 రోడ్డు భద్రతా ప్రచారంలో భాగంగా శుక్రవారం చాతకొండ 6వ బటాలియన్లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, సీఐ చుంచుపల్లి ఆర్. వెంకటేశ్వర్లు, ఎస్ హెచ్ ఓ లక్ష్మీ దేవి పల్లి ఎస్సై జి రమణారెడ్డి, 6వ బటాలియన్ అధికారులు సిబ్బందితో కలిసి హాజరయ్యారు. అదే విధంగా, ఏఆర్ హెడ్క్వార్టర్స్లో కూడా ఇదే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కొత్తగూడెం, డీఎస్పీ (ఏఆర్), సీఐ, చుంచుపల్లి, ఆర్ఐ (అడ్మినిస్ట్రేషన్), ఆర్ఐ (ఎంఎటీఓ), సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ... ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించడం, మద్యం సేవించి వాహనం నడపడం పట్ల పూర్తిగా శూన్య సహనం పాటించాలనీ తెలిపారు. అనంతరం రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేసారు. చాతకొండ 6వ బటాలియన్ నుండి రైల్వే స్టేషన్ వరకు ఒక బైక్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీలో 6వ బటాలియన్‌కు చెందిన సుమారు 100 మంది సిబ్బంది పాల్గొన్నారు.





## రోడ్డు భద్రతపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలి...

**- కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్...**

**లక్ష్మీ దేవిపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:**



అరైవ్ అలైవ్ - 2026 రోడ్డు భద్రతా ప్రచారంలో భాగంగా శుక్రవారం చాతకొండ 6వ బటాలియన్లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, సీఐ చుంచుపల్లి ఆర్. వెంకటేశ్వర్లు, ఎస్ హెచ్ ఓ లక్ష్మీ దేవి పల్లి ఎస్సై జి రమణారెడ్డి, 6వ బటాలియన్ అధికారులు సిబ్బందితో కలిసి హాజరయ్యారు. అదే విధంగా, ఏఆర్ హెడ్క్వార్టర్స్లో కూడా ఇదే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కొత్తగూడెం, డీఎస్పీ (ఏఆర్), సీఐ, చుంచుపల్లి, ఆర్ఐ (అడ్మినిస్ట్రేషన్), ఆర్ఐ (ఎంఎటీఓ), సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ... ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించడం, మద్యం సేవించి వాహనం నడపడం పట్ల పూర్తిగా శూన్య సహనం పాటించాలనీ తెలిపారు. అనంతరం రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేసారు. చాతకొండ 6వ బటాలియన్ నుండి రైల్వే స్టేషన్ వరకు ఒక బైక్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీలో 6వ బటాలియన్‌కు చెందిన సుమారు 100 మంది సిబ్బంది పాల్గొన్నారు.



# మైనార్టీ గురుకులాల్లో ఆన్‌లైన్ అడ్మిషన్లు ప్రారంభం

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 16 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ గురుకులాల అడ్మిషన్లు 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐడిఓసి క్యాంప్ ఆఫీస్‌లో శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... ముస్లిం మైనారిటీలు తమ పిల్లలను మైనార్టీ గురుకుల పాఠశాల ఐదవ తరగతి మరియు కళాశాల ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేర్పించాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెంలో బాలికలకు, బాలురకు, బూర్గంపాడు బాలికలకు, భద్రాచలం బాలురకు, అశ్వారావుపేట బాలికలకు, ఇల్లందు బాలికలకు విడివిడిగా ఐదవ తరగతి మరియు ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ముస్లిం మైనారిటీ పిల్లలను తెలంగాణ ప్రభుత్వ మైనార్టీ గురుకులాల్లో చేర్పించాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మైనారిటీల విద్యావకాశాల కోసం ఏర్పాటు చేసిన గురుకులాల విద్యావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అడ్మిషన్ల ఆన్‌లైన్ ప్రారంభం కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అభివృద్ధి అధికారి కే. సంజీవరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్.ఎల్.సి ఎం.జె. అరుణ కుమారి, ఉమ్మడి ఖమ్మం జిల్లా విజిలెన్స్ అధికారులు కే. సీతారాములు, ఎం.ఏ. రవూఫ్, జిల్లాలోని మైనారిటీ గురుకులాల పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మైనారిటీ గురుకులాల నాణ్యమైన ఉచిత విద్యావకాశాలపై అవగాహన కల్పించుటకు సీతారాములు అడ్మిషన్ల ప్రచార సాధనంగా రచించిన ఆడియో, వీడియో పాటలను జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కే. సంజీవరావు కార్యాలయంలో ప్రారంభించారు.



## క్యాలెండర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు

**కొత్తగూడెం టౌన్, జనవరి 16 ప్రభాతవార్త:**



మహా న్యూస్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఎమ్మెల్యేలు కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ ఆవిష్కరించారు. వారి వారి స్వగృహాల్లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహా న్యూస్ రిపోర్టర్ దశరథ్, సిపిఐ, కాంగ్రెస్ పార్టీల నాయకులూ పాల్గొన్నారు.



# కేటీపీఎస్ కాంప్లెక్స్‌లో డైరెక్టర్ సివిల్ అజయ్‌కు ఘన స్వాగతం

**- హెచ్ఆర్ఏ పెండింగ్ అంశంపై సానుకూల స్పందన**

**- నూతన క్వార్టర్స్ నిర్మాణంపై స్పష్టత**

**పాల్వంచ టౌన్, జనవరి 16(ప్రభాతవార్త):**

కేటీపీఎస్ కాంప్లెక్స్ పర్యటనకు విచ్చేసిన డైరెక్టర్ (సివిల్) అజయ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 1535 జెన్కో అధ్యక్షులు ఎం.శ్రీధర్, జెన్కో అడిషనల్ సెక్రటరీ సముద్రాల రాంబాబు, కేటీపీఎస్ ఏడవ దశ కార్యదర్శి ధనయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీపీఎస్ ఏడవ దశలో పెండింగ్‌లో ఉన్న హెచ్ఆర్ఏ అంశాన్ని డైరెక్టర్ అజయ్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే నూతనంగా నిర్మాణంలో ఉన్న క్వార్టర్స్ విషయమై కూడా తగు నిర్ణయంతో ముందుకు వెళ్తామని డైరెక్టర్ గారు భరోసా ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశం ఉద్యోగుల సమస్యల పరిష్కార దిశగా కీలకంగా నిలిచిందని పాల్గొన్న ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.



# గృహ జ్యోతి లబ్ధిదారులకు లేఖలు పంపిణీ

**చుంచుపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:** మండల పరిధిలో వివిధ గ్రామాలలో గృహ జ్యోతి లబ్ధిదారులకు చుంచుపల్లి ఏఈ నరసింహారావు ఆధ్వర్యంలో ప్రభుత్వం అందిస్తున్న గృహ జ్యోతి లబ్ధిదారులకు , వ్యవసాయ సర్వీసు లబ్ధిదారులకు సంక్రాంతి పండుగ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలుపుతూ ముద్రించిన లేఖలను విద్యుత్ శాఖ ఏఈ ఆధ్వర్యంలో తన సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు అందిస్తున్నారు . ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన లేఖలను గ్రామాల వారీగా తన సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బందితోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు .



# తండ్రి స్వప్నం - కొడుకు సాకారం

## - సంకల్ప బలంతో సాధించిన విజయం

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 16:**

సీఐఎస్ఎఫ్‌లో ఉద్యోగం సాధించిన మొండికుంట యువకుడు జిల్లేపల్లి శరణ్అశ్వాపురం మండలం మొండికుంట గ్రామానికి చెందిన శరణ్ గ్రామీణ యువతకు ఆదర్శంగా నిలుస్తూ సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ లో భాగమైన(సీఐఎస్ఎఫ్)లో ఉద్యోగం సాధించారు. శరణ్ తండ్రి జిల్లేపల్లి గోవర్ధనా చారి వృత్తిరీత్యా పురోహితుడిగా, అదే సమయంలో దాదాపు 30 సంవత్సరాల పాటు విలేకరిగా పనిచేస్తూ సమాజానికి సేవలందించారు. నిజం, న్యాయం, క్రమశిక్షణ వంటి విలువలను జీవిత పునాదులుగా తీసుకుని, సమాజంలో మార్పు రావాలన్న తపనతో ఆయన సాగిన ప్రయాణం అనేక మందికి ప్రేరణగా నిలిచింది. తన జీవితంలో ఎదుర్కొన్న కష్టాలు, విలేకరిగా చూసిన అన్యాయాల నేపథ్యంలో, తన కుమారుడిని పోలీసు శాఖలో సేవ చేసే బాధ్యతాయుతమైన వ్యక్తిగా చూడాలన్నదే గోవర్ధనా చారి కల. ఆ కల వెనుక అధికార ఆశ కాదు సమాజానికి సేవ చేయాలన్న తండ్రి తపన మాత్రమే ఉంది. కాల పరిస్థితులు, జీవన పరిణామాల వల్ల తండ్రి–కొడుకుల మధ్య శారీరక దూరం ఏర్పడినప్పటికీ, తండ్రి బోధనలు, విలువలు మాత్రం శరణ్ హృదయంలో బలంగా నాటుకుపోయాయి. తండ్రి చూపిన మార్గం, తల్లి చేసిన త్యాగాలు, గ్రామీణ జీవితం నేర్పిన క్రమశిక్షణ అన్ని కలగలిపి శరణ్ విజయానికి పునాదులయ్యాయి. ఎంతో కష్టపడి చదువుతూ, అనేక పోటీ పరీక్షలను ఎదుర్కొని, అచంచల సంకల్పంతో ముందుకు సాగిన శరణ్





చివరకు సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్)లో ఉద్యోగాన్ని సాధించాడు. ఇది కేవలం ఒక ఉద్యోగం మాత్రమే కాదు. ఇది ఒక తండ్రి కలకు వచ్చిన మరో రూపంతన కుమారుణ్ణి పోలీస్ శాఖలో చూడాలనుకున్న ఆ తండ్రి కల, యూనిఫాం మారింది కానీ చివరికి సంబంధిత రక్షణ శాఖ రూపం లోనే తన కుమారుడికి వరించింది. ఈ విజయం వెనుక తండ్రి జిల్లేపల్లి గోవర్ధనా చారి చేసిన నిశ్శబ్ద త్యాగం, కుమారుడు జిల్లేపల్లి శరణ్ చూపిన అచంచల సంకల్పం దాగి ఉంది. విధి వేరు చేసినా విలువలు కలిపాయి. కల దారి మార్చుకున్నా వారిరువురి లక్ష ్యం మాత్రం ఒక్కటే. ఇది ఒక కుటుంబం గెలిచిన కథ. ఇది మొండికుంట గ్రామం గర్వించదగ్గ ఘనత. ఇది ప్రతి యువతకు మార్గదర్శకమైన నిజ జీవిత ప్రేరణ. తండ్రి ఆశయాన్ని తండ్రి దూరమైనా తన కలను సంకల్పబలంతో సాకారం చేసిన శరణ్ ను గ్రామస్థులు, మాజీ తాజా ప్రజాప్రతినిధులు,ే స్నహితులు, అభ్యుదయ వాదులు, అభినందనలతో ముంచెత్తారు.




# నాలుగు తరాలు.. ఒకే వేదిక..

## - సంక్రాంతికి కుటుంబ ఐక్యత ఘన నినాదం

## - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 16:**



మారుతున్న కాలంలో చెదిరిపోతున్న కుటుంబ బంధాలకు గట్టి సందేశంగా, అశ్వాపురం మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గాదే కేశవరెడ్డి కుటుంబంలో సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. తాతలు, తండ్రులు, కుమారులు, మనుమలు ఇలా నాలుగు తరాల కుటుంబ సభ్యులు ఒకే వేదికపై చేరి సంక్రాంతి పండుగను జరుపుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గాదే కేశవరెడ్డి కుటుంబ సభ్యులు అందరూ కలిసి, కుటుంబ సంప్రదాయాలను కాపాడుతూ, సంక్రాంతి పండుగను ఒకే చోట ఘనంగా నిర్వహించారు. పెద్దల ఆశీర్వాదాలు, చిన్నారుల సందడి, మహిళల ముగ్గులు, సంప్రదాయ వేషధారణతో ఇంటి ఆవరణ అంతా పండుగ కళతో వెలిగిపోయింది. ఈ సంక్రాంతి సంబరాలకు ముఖ్య అతిథిగా పినపాక శాసనసభ్యులు హాజరయ్యారు. కుటుంబ పెద్దలను, ఆప్యాయంగా పలకరించారు. పిల్లలతో మమేకమై సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాలుగు తరాల వారిని ఒకే వేదికపై కలిపిన ఈ సంక్రాంతి సంబరాలు ప్రతి కుటుంబానికి ఆదర్శమని, కుటుంబ విలువలే నేటి సమాజానికి పునాది అని పేర్కొన్నారు. సంక్రాంతి సందర్భంగా భోగి, సంక్రాంతి సంప్రదాయ పూజలు, పెద్దల ఆశీర్వచనాలు, పిల్లల ఆటలు, హర్షాతిరేకాల మధ్య సాంప్రదాయ వంటకాలతో అతిధులకు అతిధ్యం వేడుకలకు మరింత వైభవం చేకూర్చాయి. గాదే కేశవరెడ్డి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. తరాలు మారినా బంధలు విడిపోకూడదన్నదే మా లక్ష్యం. అందుకే ప్రతి పండుగను కుటుంబమంతా కలిసి జరుపుకుంటున్నామని తెలిపారు. నాలుగు తరాల అనుబంధానికి సాక్ష్యంగా నిలిచిన ఈ వేడుకలు, కుటుంబ ఐక్యతకు నిలువెత్తు ఉదాహరణగా నిలిచాయి.

# వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు దోహదపడతాయి

## - కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య

**అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 16:**

క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి, వ్యక్తిత్వ వికాసానికి చాలా అవసరం అని ఇవి దేహ దారుఢ్యం నకు తోడ్పడతాయని ఒత్తిడిని తగ్గించి ఏకాగ్రతను, నాయకత్వ లక్షణాలను పెంచి క్రమశిక్షణ, పట్టుదల వంటి జీవన నైపుణ్యాలను పెంపొందిస్తాయని అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య అన్నారు. అశ్వాపురం మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 20వ క్రికెట్ టోర్నమెంట్లో ఈరోజు క్రీడల్లో ముఖ్యఅతిథిగా వారు పాల్గొన్నారు.



శుక్రవారం జరిగిన పాములపల్లి 1, బిక్షం బి లెవెల్ మధ్య జరిగిన మ్యాచ్ వీక్షించి అనంతరం గెలుపొందిన పాములపల్లి అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మగారిపల్లి సర్పంచ్ ఇర్పా కవిత, సీతారాంపురం సర్పంచ్ సబ్కా పిచ్చయ్య ఎమ్మార్పీఎస్ టోర్నమెంట్ నిర్వాహకులు ఇసంపల్లి కృష్ణ, గద్దల రామకృష్ణ, జుట్టుపాక సురేష్, శెట్టిపల్లి శేఖర్, శివకృష్ణ, భాస్కర్, అశోక్, క్రీడాకారులు మురళి జావిద్ తదితరులు పాల్గొన్నారు

# తప్పనిసరిగా రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

## - మణుగూరు ఏ డీ ఏ తాతారావు

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 16:**

మణుగూరు మండలం మద్దులగూడెం గ్రామం లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు నమోదు కార్యక్రమం (ఫార్మర్ రిజిస్ట్రీ) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏడిఏ తాతారావు పాల్గొని మాట్లాడారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాలకు గాను రైతు నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని అన్నారు. లేనిచో వ్యవసాయ పథకాలు వర్తించవు అని అన్నారు. పట్టా భూమి కలిగిన ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా రైతు నమోదు చేసుకోవాలని, నమోదు చేసుకున్న రైతులకు డిజిటల్ కార్డ్ అందించడం జరుగుతుందని, ఐ కార్డ్ ఉంటేనే భవిష్యత్తు లో ఎరువులు, పురుగు మందులు , రాయితీ పై పనిముట్లు ,



విత్తనాలు ఇతర ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయి అని తెలియజేయడం జరిగిందని, .రైతులందరూ ఈ రైతు నమోదు ను మండల వ్యవసాయ విస్తరణ అధికారులు వద్ద, మీ సేవా కేంద్రాల వద్ద నమోదు చేసుకోవాలని అన్నారుఈ కార్యక్రమం లో ఏఈ వో లు లక్ష ్మణరావు, హారిక సమితిసింగారం పంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ,రైతులు కోరం పాపారావు, వర్సా శ్రీనివాసరావు, కర్రి చలపతి రావులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి

## - మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి

**పినపాక, ప్రభాతవార్త, జనవరి 16:**

రోడ్డు ప్రయాణలు చేసే ప్రతి ఒక్కరూ భద్రత జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలనిమణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అరైవ్ అలైవ్ అవగాహనా కార్యక్రమన్ని ఏడూళ్ల బయ్యారం ఎస్ఐ సురేష్ ఆద్వర్యంలో శుక్రవారం ఐలాపురం గ్రామంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి హాజరై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు సరిగా పాటించకపోవడం వల్లనే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఎంతో మంది చనిపోతున్నారని అన్నారు. ప్రజలు జాగ్రత్తలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చునని అయన తెలిపారు. వాహనదారులు తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు ప్రయాణికులు సీటుబెల్ట్ ధరించాలని సూచించారు. అదేవిదంగా మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, వాహనం నడిపే సమయంలో చరవాణి వినియోగం వంటి చర్యలు ప్రాణాంతకమని హెచ్చరించారు. విద్యార్థులు, యువత రోడ్డు భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ట్రాఫిక్ సంకేతాలను ప్రతి ఒక్కరూ పాటించాలని డిఎస్పి కోరారు. ఎప్పుడు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను ముందస్తు గుర్తించి ఆయా ప్రాంతాలలోని ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కలిపిస్తూ ఉండాలని ఆయన కోరారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు ఖరీదైన వాహనాలు కొనిచ్చేటప్పుడు వాటిని నడపగల సామర్థం ఉందా నడపడంలో వారికీ కనీసం అవగాహన ఉందా లేదా తెలుసుకొని ఇవ్వాలని సూచించారు. ప్రమాదాలు జరిగితే వెంటనే 108కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అనంతరం ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తి భార్య చంద్రకళ మాట్లాడుతూ తన భర్త హెల్మెట్ ధరించక పోవడం వలన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడని, ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న ఆయన మరణం తర్వాత తమ కుటుంబ ఆర్థిక పరిస్థితి దెబ్బతిని తమ ముగ్గురు పిల్లలను సైతం పోషించుకొలేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. తమ కుటుంబానికి జరిగినట్లు మరోకరికి జరగకుండా ఉండాలంటే రోడ్డు ప్రయాణంలో ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ సురేష్, పోట్లపల్లి సర్పంచ్ మద్దెల సమ్మయ్య, భూపాలపట్నం సర్పంచ్ తోలెం స్వప్న, గడ్డంపల్లి సర్పంచ్ పడిగ కృష్ణవేణి, పోలీసు సిబ్బంది, స్థానిక యువకులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన క్రీడా, ముగ్గుల పోటీలు

## - ముఖ్య అతిథిగా హాజరైన సిఐ గూడా అశోక్ రెడ్డి

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 16:** గొల్లగూడెం గ్రామ పంచాయతీ లో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో యువకులకు క్రీడా కార్యక్రమం మరియు మహిళలకు ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించి విజేతలుగా నిలిచిన వారికి అశ్వాపురం సి ఐ అశోక్ రెడ్డి చేతుల మీదగా బహుమతులు అందచేశారు. వాలీబాల్ పోటీలు, ముగ్గుల పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో గెలుపొందిన విజేతలకు, జట్లకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం లో గొల్లగూడెం సర్పంచ్ కోంద్రు సోమయ్య, ఉప సర్పంచ్ బొల్లినేని గణేష్, మరియు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, పాల్గొన్నారు.



## టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో చెక్కు అందజేత

**టేకులపల్లి జనవరి 16 ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలం ప్రాథమిక పాఠశాలలో ఇటీవల మరణించిన రావులపాడు స్కూల్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు గుగులోతు రమేష్ కుటుంబానికి ఆరు లక్షల రూపాయల చెక్కును టీఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ సొసైటీ ఆధ్వర్యంలో వారి భార్య రోజాకు అందజేశారు ఈ సందర్భంగా సంస్కరణ సభకు జిల్లా కుటుంబ సంక్షేమ నిధి సొసైటీ కన్వీనర్ డి దాసు అధ్యక్షత వహించారు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గ భవాని పాల్గొని మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా మరణించిన టిఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ సొసైటీ సభ్యులకు మూడు కోట్లకు పైగా సంఘీభావ విరాళం అందజేశామని ఇది ఒక సామాజిక కలిగిన సంఘం అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎంఈఓ ఏ జగన్, బి రాజు, బి మురళీమోహన్, మల్లంపాటి వెంకటేశ్వర్లు, వి వరలక్ష్మి, ఎం రాజయ్య, ఎన్



వెంకటేశ్వర్లు, ఎన్ కృష్ణ, హాథిరం, పి జయరాజు, ఎం పద్మారాణి, ఎస్ కే పాష, డి తావురియ, బి కిషోర్ సింగ్, బి హరి, టి లక్ష్మణ్, ఈ రాంబాబు, కే వెంకటేశ్వర్లు, బి రామ చందర్, బి మంగిలాల్, ఏ వీరన్న, రూప్ సింగ్, భానుప్రియ, రమేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## సమ్మక్క సారక్క జాతరలో పాల్గొన్న హాతీరాం

**టేకులపల్లి జనవరి 16 ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలం చంద్రు తండా గ్రామంలో సమ్మక్క సారక్క గద్దెల పూజారి గుగులోతు పుష్ప సురేష్ జాతరలో పాల్గొన్న గిరిజన ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాంకుడోత్ హథిరాం నాయక్ స్థానిక సర్పంచ్ బానోతు సంతోష కిషన్ నాయక్ హాజరై కొబ్బరికాయలు కొట్టి తల్లిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో గుగులోతు అనిత సర్దార్, భూక్యరాంజీ, బిలియ నాయక్, భూక్య భద్రు, సాములు, బట్టు వినోద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన సిఐ సత్యనారాయణ

**టేకులపల్లి జనవరి 16 ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో టేకులపల్లి సిఐ బి. సత్యనారాయణ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలు జరుగకుండా వుండాలంటే అందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి సీటు బెల్ట్ పెట్టుకోవాలి,రోడ్ ప్రమాదాలను నివారించాలి అంటే రాష్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్, మూల మలుపులవద క్రాస్ చేయవద్దు మద్యం సేవించి నడపరాదు ప్రతి ఒక్కరూ ముందుగా జాగ్రత్తగా ఉండాలని జాగ్రత్తలు పాటించడం వలన రోడ్ ప్రమాదాలను నివారించవచ్చునుసెల్ ఫోన్లు మాట్లాడుకుంట డ్రైవింగ్




చేయరాదు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్స్, ఆర్ సి, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలిలేనిచో వెహికల్ నడపారదు దేశంలో ప్రతీ నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతోంది... విద్యార్థి దశలోనే రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలి ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది పోలీస్ సిబ్బంది యువత పాల్గొన్నారు.

## మీ భద్రతే మా లక్ష్యం...

**- చాతకొండ బెటాలియన్‌లో అవగాహన...**

**లక్ష్మీదేవిపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:**




తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ కాంపెయిన్2026 మీ భద్రతే మా లక్ష్యం సదస్సును, 6వ బెటాలియన్ చాతకొండ నందు డీజీపీ బి.శివధర్ రెడ్డి ఉత్తర్వుల మేరకు జిల్లా పోలీసు ఉన్నత అధికారి ఎస్పీ బి.రోహిత్ రాజు ఆదేశాల మేరకు , కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి పరివేక్షణలో, కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ విచ్చేసి రోడ్డు భద్రతా నియమాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అబ్దుల్ రెహమాన్, బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ హెచ్ .అబ్దుల్ రషీద్ మాట్లాడుతూ... బెటాలియన్ కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి ఇంతకు ముందు నుండి బెటాలియన్ సిబ్బందికి పలు మార్లు సూచించారు. రోడ్డు భద్రత నియమాలు, టూ వీలర్ నందు వెళ్ళేటపుడు తప్పనిసరిగా



హెల్మెంట్ ధరించడం, ఫోర్ వీలర్ నందు వెళ్ళేవారు సీట్ బెల్ట్ ధరించడం, డ్రంక్ అండ్ డ్రైవింగ్ చేయకుండా, ఫోన్ లో మాట్లాడుతూ.... స్టాప్ లైన్ క్రాసింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, వంటివి చేయకుండ, రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా ఉండాలని ప్రతి యొక్క పటాలపు పోలీసు సిబ్బంది, అధికారులు తప్పనిసరిగా సూచనలు పాటించాలని మరో మారు గుర్తు చేశారు. పోలీసు సిబ్బంది, అధికారులు అందరూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని తెలియచేస్తు ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ అవగాహన సదస్సుకు పటాలపు పోలీసు సిబ్బంది, అధికారులు అందరూ పాల్గొని హెల్మెంట్ ధరించి బైక్ ర్యాలీ నీ బెటాలియన్ హెడ్ క్వాటర్స్ చాతకొండ నుండి కొత్తగూడెం రైల్వే స్టేషన్ వరకు"మీ భద్రతే మా లక్ష్యం అనే అవగాహన" బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ లు హెచ్.అబ్దుల్ రషీద్, కె.శంకర్, సిఐలు, ఆర్. ఐ లు ,ఎస్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు , కొత్తగూడెం , బెటాలియన్ పోలీసు సిబ్బంది అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘన విజయం చేయడం జరిగింది.

## శాశ్వత అన్నదానానికి 50వేల విరాళం

**భద్రాచలం,కల్చరల్ ప్రభాతవార్త:** జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయిబాబా వారి మందిరంలో సంక్రాంతి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూల అలంకరణ చేయించారు. పట్టణానికి చెందిన పరిటాల శ్రీ లక్ష్మీ వైఫ్ ఆఫ్ ఉదయ్ చంద్ర బాబా వారి ఆలయంలో జరుగు నిత్య అన్నప్రసాదానికి శాశ్వతంగా 50 వేల రూపాయలు విరాళం అందించారు. విరాళం అందించిన దాతను శాలువాతో సత్కరించి బాబా వారి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ వైస్ చైర్మన్ మాగంటి శ్రీనివాస వరప్రసాద్ కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు అర్చకులు శ్రీరామ్ శర్మ మరియు కమిటీ సభ్యులు



పాల్గొన్నారు. దాత అందించిన సొమ్మును ఫిక్స్ డిపాజిట్ చేసి దానిపై వచ్చు వడ్డీతో ప్రతి సంవత్సరం ఒకరోజు దాత కోరిన నాడు అన్నదానం నిర్వహిస్తామని తెలిపారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## ప్రజా సంక్షేమమే మా అజెండా

**- గడపగడపలో కాంగ్రెస్ గళం**

**- పూజ చేసి ప్రచారం ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**ఇల్లందు, జనవరి 16, ప్రభాతవార్త:**





మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రెండో వార్డులో గల కాళీమాత ఆలయం, అభయ అంజనేయ స్వామి ఆలయాలలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పూజలు నిర్వహించి గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల కోసం పని చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనకు, మన ప్రజా ప్రభుత్వ పాలనకు పురపాలక ప్రజానికం తేడా గమనించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చామని, ఏ రాష్టంలో అమలు చేయని పథకం ఉచిత సన్న బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు.రాష్టంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, మరో మూడేళ్లలో ఇదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు వడ్డీ లేని రుణాలతో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థి ఏవరైనా కానీ కాంగ్రెస్ పార్టీని గెలుపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీని గెలుపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, సీనియర్ నాయకులు కోరం సురేందర్, మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ యదలపల్లి అనసూయ, మాజీ వైస్ చైర్మన్ పులిగళ్ల మాధవరావు, హరిహర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందె సదానందం, నాయకులు జాఫర్, సుదర్శన్ కోరి, పింగళి నరేష్, మేకల శ్యామ్, ఇది గణేష్, గోచికొండ శ్రీదేవి, గోచికొండ సత్యనారయణ, పడిదల నవీన్, పత్తి రంజిత్, సర్పంచులు పాయం లలిత, పాయం స్వాతి, బానోత్ శారద,వల్లాల మంగమ్మ, మాజీ సర్పంచ్ కల్తీ పద్మ, కొండూరి నాగేష్, దండుగుల శివ, దాసు, పాయం ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రసన్నాంజనే కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు....

### రంగుల మయంగా దేవస్థానం ప్రాంగణం...

### తాడు లాగుడాటలో హోరెత్తిన హుషారు....

*కారేపల్లి జనవరి 16 ప్రభాతవార్త*

సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోగల సామ్య తండా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన ప్రాంగణమునందు దేవస్థాన ఆలయ చైర్మన్ ధరావత్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భాగ్యనగర్ తండా





గ్రామ సర్పంచ్ భానోత్ హీరాలాల్, రెండో వార్డు సభ్యులు లకావత్ సుమ అప్పారావు, మూడో వార్డు సభ్యులు పద్మ వెంకన్న గార్ల సహకారంతో ఘనంగా ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముగ్గుల పోటీ విజేతలను ప్రకటించడానికి కారేపల్లి మండల మీడియా మిత్రులు వచ్చి విజేతలను ప్రకటించారు. అనంతరం గ్రామస్తులు సంక్రాంతి పండుగ సందర్భంగా తాడు లాగుట ఆటలో ఉత్సాహంగా పాల్గొంటూ సంక్రాంతి సంబరాలను గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సంస్కృతి సంప్రదాయాలను ఇలాగే కొనసాగించాలని గ్రామస్తులు ఇదే తరహాలో పాల్గొంటూ ఏ పండగ వచ్చిన ఇలాగే జరుపుకోవాలని తెలిపారు. అలాగే ముగ్గుల పోటీ విజేతలుగా నిలిచినటువంటి వారిని ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను గౌరవ ముఖ్య అతిథులుగా వచ్చిన వారు అందించారు అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మూడో వార్డు సభ్యురాలు గుగులోత్ పద్మ వెంకన్న సహకారంతో బహుమతులను అందజేశారు. అనంతరం స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన ఉప సర్పంచ్ వార్డు మెంబర్లతో పాటు అలయ చైర్మన్ , గ్రామ పెద్దలను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గుగులోత్ బిక్కులాల్, జర్నలిస్టులు కొండపల్లి వెంకటేశ్వర్లు, ఏపూరి లక్షీ ్మనారాయణ, కొత్తూరీ శ్రీనివాసరావు, కమిటీ గౌరవాధ్యక్షులు భూక్య సక్రియ, గ్రామ పెద్దలు బానోత్ రాందాస్, కమిటీ సభ్యులు గుగులోత్ రమేష్, నూనావత్ నాగేష్, బానోతు సుమ, గ్రామ మహిళలు పెద్దలు యువతీ యువకులు పాల్గొన్నారు.

## వైభవంగా గోదా రంగానాధుల కళ్యాణం

*వైరా రూరల్ జనవరి 16 ప్రభాతవా*

వైరా మండలం ,గొల్లపూడి గ్రామ పొలిమేరల్లోని పురాతన స్వయంభూ నృసింహ క్షేత్రం "పులిగుట్ట" పై ధనుర్మాస ముగింపు సందర్భం గా గోదా రంగాణాధుల కళ్యాణోత్సవం పాంచారత్రాగమ పండితులు "శేషభట్టా రఘునాదాచార్యులు"ఆలయ ప్రధానాచార్యులు, గట్టు రావికుమారాచార్యులు ల ఆద్వర్యం లో ఘనం గా నిర్వహించారు ఈ కళ్యాణోత్సవా న్నితిలకిం చడానికిగొల్లపూడిచీ,పాలడుగు ,సీతానగరం,రాపల్లి ,గన్నవరం, ఖానాపు్న ర,కొండకోడిమ, రెబ్బవరం,అస్ట్న గుర్తి,గొల్లెనపాడు గ్రామాల నుండి అధిక సంఖ్య లో భక్తులు హాజరై కళ్యాణోత్సవం ను తిలకించారు.గొల్ల పూడి గ్రామ సర్పంచ్ మే డూరి రామారావు, ఆలయ మేనేజర్ ప్రసాద్,గుమాస్తా శ్రీనివాసరావు,అభయాంజనేయ దేవాలయ ఛైర్మెన్ కొత్తపల్లి వెంకటే శ్వర్లు,,భజన మండలి బాధ్యులు మిడి దిడ్డి వెంకటేశ్వర్లు, తబలా(పొ రళ్ళ) కృష్ణ,సూర్యం,మిట్టపల్లి వాణి,స్వాతి, గ్రామ పెద్దలు గూడపాటి శ్రీనివా సరావు,షేక్ సైదా, మిట్టపల్లి సతీష్,పెండ్యాల కోటేశ్వరరావు,రంగా శ్రీను, గంగా రపు మోహన్ రావు,మిట్టపల్లి రాంబాబు,మిడిదిడ్డి రాంబాబు లు పాల్గొన్నారు.



## తుంబూరు దయాకర్ రెడ్డి ని సత్కరించి న మల్లిబాబు యాదవ్

*కామేపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇన్ ఛార్జ్ తుంబురు దయాకర్ రెడ్డిని వా రి కార్యాలయంలో మాజీ జెడ్పిటిసి,డిసిసి బి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలి పారు.గ్రామాలలో ప్రశాంత వాతావరణం తో ప్రతి ఒక్కరూ ముఖ్యంగా రైతన్నలు సంక్రాంతి పండుగ తో సహా ప్రతి ఒక్క ఉత్సవాలను ఆనందంతో గడుపుకోవాల ని ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి కోరారు. అంతకు ముందు మల్లి బాబు యాదవ్ దంపతులు కామేపల్లి మండలం పండి తాపురం గ్రామంలోని స్వగృహంలో అభి



మానులు,కార్యకర్తలు,కుటుంబ సభ్యుల సమక్షంలో సంక్రాంతి పండుగ సంబరా లు, గంగిరెద్దు ఆటలు జరుపుకున్నారు. రైతులకు సాంప్రదాయకరమైన ఈ సం క్రాంతి పండుగను పాడిపంటలతో,కు టుంబంతో, గంగిరెద్దుల ఆటలతో హరిదా సుల సంకీర్తనలతో పండుగను సంతోషం గా జరుపుకున్నారు.ఈ పండుగ నుండి సూర్యుడు మకర రాశిలోకి, ఉత్తరాయణం నుండి దక్షి ణాయనమునకు ప్రవేశించే సందర్భమున జరిగే సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో సంతోషం ఉండాల ని మల్లి బాబు యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.సంక్రాంతి సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రైతుబంధు ద్వారా డబ్బులు ఎకౌంట్లోకి జమ జరుగు తుందని, బీసీ ఎస్సీ ఎస్టీలకు కొత్తగా పథకాలు ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ మేకల మల్లికార్జునరావు,శీలం పుల్లయ్య జక్కం పూడి వెంకటేశ్వర్లు, మేకల అన్నపూర్ణ, మేకల మహేష్ బాబు, లీలా, కవిత మేకల లక్షీ ్మనారాయణ ఎస్ కే రబ్బానీ పాషా, దేరంగుల తిరపయ్య, రాధాకృష్ణ, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సందేశం

### పత్రం ను గృహ జ్యోతి లబ్ధిదారులకు పం పిణీ చేసిన ట్రాన్స్ కో అధికారులు, ఉద్యో గులు

*కామేపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన 24 గంటల ఉచిత వ్యవసా య కరెంటు గృహజ్యోతి పథకములకు 200 యూనిట్లు ఫ్రీ కరెంటు,తెల్ల కార్డు ఉ న్న ప్రతివారికి వర్తించే విధంగా నిర్ణయం తీసుకుని సఫలమైన సందర్భంగా దాని ని ఉపముఖ్యమంత్రి,విద్యుత్ శాఖ మం త్రి బట్టి విక్రమార్క సందేశాన్ని ఎన్పీడీసీ ఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశా ల మేరకు ప్రతీ వినియోగదారునికి ప్రతి గ్రామం సందేశ పత్రం చేరేలా కార్యక్రమం చేపట్టారు.ఈ సందేశపత్రం కామేపల్లి,ఊ టుకూరు, క్రిష్టాపురం, జోగ్గూడెం,తాళ్ల గూడెం, టేకులతండా,హారిచంద్రపురం, శ్రీ రామ్ నగర్ తండా,పింజరమడుగు, గ్రామాలలో వినియోగదారులకు అందిం చడం జరిగింది.ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ సుధా శ్రీనివాసరావు, లైన్మెన్ ముడిక శ్రీనివాస్,అసిస్టెంట్ లైన్మెన్ బి. నాగేశ్వరావు,సిబ్బంది గొట్టం మురళీ కృష్ణ, సందీప్, కాశీరామ్ లు పాల్గొన్నారు.






## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

### వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభ వేడుకలు ఎమ్మెల్యే జారె

*దమ్మపేట జనవరి 16 ప్రభాతవార్త*

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు. మండలంలోని జగ్గారంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగ్గారం!!బాలరాజుగూడెం గ్రామ పంచాయతీల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ను ఎమ్మెల్యే జారె రిబ్బన్



కట్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను స్వతహాగా వ్యాయామ ఉపాధ్యాయుడిగా పని చేసిన అనుభవంతో క్రీడలపై ప్రత్యేక మక్కువ కలిగి ఉన్నానని తెలిపారు. క్రీడలు యువతకు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు విశేష ప్రాధాన్యత ఇస్తోందని గ్రామీణ స్థాయిలో యువత చెడు వ్యసనాలు అసాంఘిక కార్యకలాపాల వైపు వెళ్లకుండా ఉండాలంటే క్రీడలే ఉత్తమ మార్గమని అన్నారు. క్రీడల ద్వారా ప్రతిభ కనబరిస్తే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశాలు ప్రభుత్వాల ద్వారా కల్పించ బడుతున్నాయని స్పష్టం చేశారు. మద్యం మత్తు పదార్థాలు మారకద్రవ్యాల వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని వాటివల్ల సామాన్య కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యువత క్రీడలపై దృష్టి సారించి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు వంకా జానకిరాముడు, కీసరి లక్షి ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి లో వైభవంగా సంక్రాంతి వేడుకలు

*కామేపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలంలో సంక్రాంతి వేడుక లను ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో,ఆ నందోత్సవాలతో జరుపుకున్నారు.నూతన సంవత్సరంలో ప్రప్రథమంగా సంక్రాంతి పర్వదినం రావడంతో కోలాహలంగా వేడు కలను జరుపుకోవడం జరిగింది.పర్వది నాన్ని పురస్కరించుకొని వేకువజామున నిద్రలేచి తలంటు స్నానాలు చేసి నూత న దుస్తులు ధరించి వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహిళ లు తమ ఇంటిముందు రంగురంగులతో కూడిన రంగవల్లులు వేసి అందంగా అ లంకరించి పండుగ శోభను సంతరింపజే శారు.ఇక చిన్నారులు గాలిపటాలను ఆకా శంలోకి ఎగురవేసి ఆనందాన్ని ఆత్మీయం గా పంచుకున్నారు.భోగి, సంక్రాంతి,కను మ పండుగలను ప్రజలు గత ఏడాది కంటే ఈ ఏడాది ఘనంగా జరుపుకోవ డం జరిగింది.ధరల పెరుగుదల ఉన్నప్ప టికి దాని ప్రభావం పండుగపై అంతగా పడలేదు.ఆలయాలలో పూజలు నిర్వ హించారు.పలు గ్రామాల్లో పోటీలు నిర్వ హించి విజేతలకు నిర్వాహకులు బహు మతులను ప్రధానం చేశారు.



# వైరా మండలంలో ఘనంగా మకర సంక్రాంతి..కనుమ వేడుకలు

### సందడి చేసిన యువత ముంగిట్లలో రంగురంగుల ముత్యాల ముగ్గులు.

*వైరా రూరల్ జనవరి 16 ప్రభాతవా*

వైరా మండలంలో సంక్రాంతి..కనుమ పండుగ వేడుకలను వైరా మండల ప్రజలు అత్యంతఘనంగా నిర్వహిం చారు.ఇంటికి వచ్చినపంటల తోరైతులఇళ్లుకళకళలాడుతూ..అల్లుళ్లు..ఆ డపడుచులతో సందడిగా మారాయి.భోగి పండ్లు చిన్నారులపై పోసిపెద్దలుదీవించారు .పట్టుపరికిణిలుక ట్టితెలుగింటిఆడపడుచులు..యువకులుసందడిచేశారు.మకరసంక్రాంతిపండుగ అంటేనే..సాంస్కృతిసంప్రదాయాలమేళవింపు. వెలుగులుచేర్చు కోవడానికిచేసే పయనంఅనిఅర్థంమకరసంక్రాంతిరోజు .తొలిరోజుభోగి.. రెండవరోజుమకం ీసంక్రాంతి.మూడవరోజుకనుమ..పండుగను నిర్వహి ంచారు.ఇళ్ల ముంగి ట్లలోరంగురంగులముత్యాల ముగ్గులు..వేశారు..హరి దాసుల కీర్తనలు.ప్రత్య క్ష దైవం సూర్య భగవానుడు..మకర రాశిలోకి ప్రవేశించడం తోఉత్తరాయణపుణ్యకాలంప్రారంభమైనది.సూర్యుడు మకర రాశిలోకి సంక్రమణమే సంక్రాం తి పండుగ గావైరామం డలవ్యాప్తం గాఅన్నిగ్రామాల లోజరుపుకున్నారు.సంక్రాంతి పండుగకుముందు వచ్చేభోగి..పండుగ నువైభవంగానిర్వహిం చుకోగా.సంక్రాంతితర్వాతరోజువచ్చేకనుమపండుగనుప్రజలుజరుపుకున్నారు. సంక్రాంతిపండుగ సందర్భముగా సిరిపురం అష్టగుర్తివిప్పలమ డకరెబ్బవరంవాడవాడలాఐద్వాపలుసంస్థలునిర్వహించినముగ్గులపోటీలు..న ూతనశోభనుతెచ్చిపెట్టాయి..దేవా లయాలలో భక్తులు తమ తమ ఇష్టదై వాలను దర్శించుకొని.విశేష పూజలుఅభిషేకాలు నిర్వహించారు. ఆలయాల లోభక్తులతోకిటకిటలాడాయి.తెల్లవారు జామునే నిద్రలేచిపవిత్రస్నా నాలుఆచ రించి..వాకిట్లోసూర్యరథంతోరంగురంగులవేశారుకనుమరోజురథంముగ్గులువేశ ారుఇళ్లల్లోబొమ్మలకొలువులునిర్వహించారు.కనుమపండుగనాడు.రైతన్నలు ఆవులుఎద్దులతోతమక ీన్నఅనుబంధాన్ని చాటుకున్నారు యువత రంగురంగుల పతంగులు ఎగరవేశారు




# రైతులు, కూలీలు బాగుంటేనే దేశం బాగుంటుంది.

### సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం,ఐద్వా బహిరంగ సభకు వందల సంఖ్యలో మహిళలు రావాలి

### ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత విప్పలమడకలో ఘనంగా ముగ్గుల పోటీలు

*వైరా రూరల్ జనవరి 16 ప్రభాతవా*

రైతులు, కూలీలు బాగుంటేనే దేశం బాగుంటుందని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వైరా మండలం విప్పలమడక గ్రామంలో గరిడేపల్లి వెంకటేశ్వరరావు సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. మహిళలు, యువతులు ఎంతో అందంగా, రంగురంగుల ముగ్గులతో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలు పండుగ సందడిని మరింత పెంచింది, గ్రామమంతా ఆనందోత్సాహాలతో నిండిపోయింది. మొదటి బహుమతి పది వెల రూపాయలు విలువ చేసే వెండి పట్టీలను కడేం ఝాన్సీ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ రైతులు ఒక వైపు యూరియా కష్టాలు, మరోవైపు మిర్చి వైరస్ తో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం విధానాలు వలన వ్యవసాయ రంగంలో సంక్షోభం పెరిగిందని, రైతులు దివాలా తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వర్య చేసి వల్ల కూలీలకు ఉపాధిని దూరం చేస్తుందని విమర్శించారు. అనంతరం ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత మాట్లాడుతూ ఐద్వా 14వ జాతీయ మహాసభలు సందర్భంగా జనవరి 25న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే బహిరంగ సభకు మహిళలు వందల సంఖ్యలో రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం), టిఆర్ఎస్, జనసేన నాయకులు గరిడేపల్లి సుబ్బారావు, ముత్తమాల విజయరాజు, పారుపల్లి నాగేశ్వరరావు, ముత్తమాల వెంకటరత్నం, కడెం సంపత్, సత్తెనపల్లి మాధవి, ముత్తమాల దేవానందం, తేల్లూరి వెంకటి, మేడా రాంబాబు గరిడేపల్లి సేవా సమితి అధ్యక్షులు వెదుళ్ళ నాగేశ్వరరావు, సిపిఎం సోషల్ మీడియా వైరా డివిజన్ కన్వీనర్ గుడిమెట్ల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు



# ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

*తల్లాడ, జనవరి 16, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో బొడ్రాయి యూత్, వెంకటాచలపతి దేవస్థానం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు ప్రజల నుండి మంచి స్పందన లభించింది. గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు శీలం నరేందర్‌రెడ్డి, స్వప్న దంపతుల సహకారంతో కార్యక్రమం ఏర్పాటు చేసి, బహుమతులు కూడా ఎన్ఆర్ఐ స్థాయిలో విజేతలకు అందజేశారు. అన్ని కులాల వారు బేదాభిప్రాయం లేకుండా రంగుల పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోటీలకు న్యాయ నిర్ణేతలుగా న్యాయవాదులు అయితగాని జనార్ధన్, కోటేరు స్పందనారెడ్డి, మౌనికా రెడ్డి, కాటినేని దుర్గ, దారా ప్రమీల వ్యవహరించారు. ఈ సందర్భంగా 120 మంది వేసిన ముగ్గులు సాంప్రదాయాలతో పాటు సమైక్యతా భావాన్ని గుండెకు హత్తుకునేలా ముగ్గులు వేశారని న్యాయ నిర్ణేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఇటుకల చలపతి గౌడ్, బోజెడ్ల దిలీప్, అయిలూరి చిన్న కృష్ణారెడ్డి, సంధ్య, లోకేష్‌రెడ్డి, విజయలక్ష్మి పాల్గొన్నారు.



# తుమ్మల, దయానంద్‌లను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు

*తల్లాడ, జనవరి 16, ప్రభాతవార్త*

వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్‌లను తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు, పలువురు సర్పంచ్‌లు కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. గండుగులపల్లిలో మంత్రి తుమ్మలను కలవగా స్థానిక సంస్థల ఎన్నికల మాదిరిగానే మున్సిపాలిటి ఎన్నికల్లో కూడా సత్తా చాటాలని కోరారు. దయానంద్ మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల్లో జరిగిన సంఘటనలు పునారవృతం కాకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుండేటి వీరారెడ్డి, తూము వీరభద్రరావు, పైడిపల్లి రవి, మారెళ్ళ మల్లిఖార్జునరావు, తవిడిశెట్టి యుగంధర్, తాళ్ళ జోసెఫ్, కోడూరి రాము, పగడాల లచ్చిరెడ్డి, సర్పంచ్‌లు పోట్రు శరత్, మర్సకట్ల ఇందిర, మోదుగు తిరుమలరావు పాల్గొన్నారు.







# ప్రజా సమస్యల పరిష్కారలో "వార్త" అక్షర సాక్ష్యాయుధమే..

### వార్త పత్రిక క్యాలెండరును ఆవిష్కరించిన కొణిజర్ల తహశీల్దార్, ఇంచార్జి ఎంపీడీఓ, ఎస్సై

*కొణిజర్ల జనవరి 16 ప్రభాత వార్త :*

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా వార్త పత్రిక ద్వారా తమ కలాన్ని గళంగా మార్చి అనేక కథనాలను రాస్తూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించడంలో వార్త అక్షర సాక్ష్యాయుధంగా ముందుకు సాగుతుండడం గర్వకారణమని స్థానిక కొణిజర్ల మండల తహశీల్దార్ నారపోగు అరుణ అన్నారు. శుక్రవారం స్థానిక కొణిజర్ల మండల కేంద్రంలో గల తహశీల్దార్ నారపోగు అరుణ, ఇంచార్జి ఎంపీడీఓ ఉపేంద్రయ్య, పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ జి సూరజ్, వారి వారి కార్యాలయాల అధికారులతో కలిసి ప్రముఖ వార్త పత్రిక 2026 నూతన సంవత్సరం క్యాలెండరును ఆవిష్కరించడం జరిగింది.





ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో వార్త పత్రిక ద్వారా అనేక కథనాలు రాస్తూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి అట్టి సమస్యలు పరిష్కారమయ్యేలా అక్షర సాక్ష్యాయుధంగా ముందుకు సాగడం గర్వకారణం, శుభాఅభినందనీయమని తెలిపారు. అనంతరం ఎంపీడీఓ, ఎస్సై లు వార్త పత్రిక యాజమాన్యానికి, మీడియా మిత్రులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రాము, ఆయా కార్యాలయాల అధికారులు పాల్గొన్నారు.

# పొంగులేటిని కలిసిన కుర్నవల్లి సర్పంచ్

*తల్లాడ, జనవరి 16, ప్రభాతవార్త*

రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కుర్నవల్లి సర్పంచ్ ఎక్కిరాల శేషమ్మ కలవగా ఆశీర్వదించారు. గెలిచిన తరువాత పొంగులేటి, ఎమ్మెల్యేలు నియోజకవర్గ స్థాయిలో సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయగా హాజరు కాని శేషమ్మ శుక్రవారం ఖమ్మంలో పొంగులేటిని కలవడం కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో అయిలూరి వెంకట కోటారెడ్డి, గంటల వెంకటాచారి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



# మన సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి ముగ్గుల పోటీలు

**- మోటర్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య**

కల్లూరు, జనవరి 16, ప్రభాతవార్త:





మన సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి ముగ్గుల పోటీలు అని మోటర్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య అన్నారు. శుక్రవారం, కల్లూరు మండలం, బోయినపల్లి (బోడిమెల్లి) గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సంగం శంభయ్య తిరుపతమ్మ ల జ్ఞాపకార్థం వారి కుమారులు మల్లయ్య, వెంకట పుల్లయ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలు ఇప్పుడు 11వ సంవత్సరం జరగడం విశేషం. గ్రామస్తుల సంపూర్ణ మద్దతుతో పండుగ మరింత ఉత్సాహభరితంగా సాగింది. సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ భోగభాగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షి ంచారు.సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ ముగ్గులు మన సంప్రదాయాలకు ప్రతీక అన్నారు. ప్రతి ఏడాది మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈ పోటీలు నిర్వహించడం మా కుటుంబానికి గర్వకారణం అన్నారు. ముగ్గుల ద్వారా గ్రామీణ ప్రాంతాల సంస్కృతి, సంప్రదాయాలను ప్రోత్సహించడం, తద్వారా కొత్త తరాలకు పరిచయం చేయడం మా ప్రధాన లక్ష ్యం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగమణి, సుజాత, ఉపాధ్యాయులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ముగ్గుల అందం, సృజనాత్మకత, నైపుణ్యం వంటి అంశాలను వారు ఎంతో మెచ్చుకున్నారు. పోటీల్లో మొత్తం 53 మంది పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన మొదటి బహుమతి డి సంధ్య,రెండవది శీలం స్రవంతి , మూడవది రజిత లకు బహుమతులు అందించగా, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగింది.రోడ్డు భద్రతపై అవగాహన... సంగం వెంకట పుల్లయ్య రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ, తాము చూసిన సంఘటనలతో పాటు, గ్రామంలోని అనుభవాలను కూడా ప్రస్తావించారు. రోడ్డు భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు పాటించడం వల్ల ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. అలాంటి ప్రమాదాలను నివారించడం మనందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.గ్రామ పెద్దలు ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ అనుబంధాన్ని బలపరుస్తాయి అన్నారు.. పండగ ఉత్సవాల ద్వారా పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఒక్కటిగా ఉంటూ సామాజిక విలువలను పెంపొందించుకోవడం చాలా ముఖ్యమైనది అని అభినందించారు. ఈ కార్యక్రమంలో సంగం మల్లయ్య, దమయంతి, రమేష్, శ్రీ రఘు రామ్, శీలం వీరభద్రా రెడ్డి, రామభద్రా రెడ్డి, సంగం రామకృష్ణ, శ్రీలక్ష్మి ్మ, నవీన్, రాయల నారాయణ, మమత టీచర్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.




## ఖమ్మంలో 18నజరిగేసిపిఐ సభను జయప్రదం చేయండి

**- హాజరవుతున్న సీఎం, 45 దేశాల ప్రతినిధులు..**

సత్తుపల్లి జనవరి 16 ప్రభాతవార్త :



సిపిఐ 100 వసంతాల ముగింపు బహిరంగ సభ ఈ నెల 18వ తేదీ భారీ ప్రదర్శన బహిరంగ సబ జరుగుతున్నాయని ఈ సభకు సిపిఐ జాతీయ ప్రధానకార్యదర్శి కామ్రేడ్ డి రాజా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో పాటు కమ్యూనిస్టు అతిరథ మహారథులు 45 దేశాల కమ్యూనిస్టు ప్రతినిధులు ఈ బహిరంగ సభకు హాజరవుతున్నారని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు. సత్తుపల్లిలో శుక్రవారం వ్యవసాయ కూలీలు సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో 100 సంవత్సరాలు క్రితం ఏర్పడిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఈ దేశంలో రైతుల కోసం కార్మిక వర్గ పరిరక్షణ కోసం పేద వర్గాల కోసం వ్యవసాయ కూలీల కోసం మూడు పోడుసాగుదారుల కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందని ఆయన అన్నారు. ఎందరో అమరవీరుల ఎన్నో చట్టాలు రూపొందించి అమలు చేసిన చరిత్ర కలిగినటువంటి పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నిర్మించి పోరాడే వాడికేభూమి కావాలి అని నినదించి తెలంగాణ రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల భూములు పేదలకు పంచిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని కూడా తీసేస్తే ప్రయత్నం చేస్తుందని అందులో భాగంగా ఉపాధి కూలీలకు వచ్చే కూలిని 40 శాతం రాష్ట్రాలు చేయాలని చట్టం చేసిందని అతి చట్టం వల్ల కూలీలు తీవ్రంగా నష్టపోతారని కూలీలు పొట్ట కొట్టేందుకు మోడీ ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు . 18నజరిగే బహిరంగ సభలో 45 దేశాల కమ్యూనిస్టు నాయకులు పడుకుంటున్నారని అన్నారు. వివిధ ప్రజల కోసం చర్చించే ఈ బహిరంగ సభను ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఉపాధి హామీ మేటు కూలీలు పుల్లమ్మ పద్మ రమణ జ్యోతి వెంకటమ్మ రాములమ్మ రమణ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కప్ నిర్వహణకు రాష్ట్ర క్రీడా శాఖ ఉత్తర్వులు జారీ

**పెనుబల్లి, జనవరి 16, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కప్ 2026 రెండవ ఎడిషన్ నిర్వహణకు రాష్ట్ర క్రీడా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వీటిలో బీడీలు ఎంఈఓ లు సన్నద్ధం కావాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామపంచాయతీ స్థాయిలో జనవరి 17 నుండి 22 తేదీ వరకు అథ్లెటిక్స్, కోకో, ఫుట్బాల్, వాలీబాల్, కబడ్డీ, యోగ, క్రీడా పోటీలు జరపనున్నారు. అథ్లెటిక్స్, కబడి, కోకో, ఫుట్బాల్, వాలీబాల్, యోగ, చెస్, కరాటే వంటి క్రీడల్లో క్రీడా పోటీలు మండల మున్సిపాలిటీ జోనల్ స్థాయి క్రీడా పోటీలు జనవరి 28 నుండి 31 వరకు నిర్వహించనున్నారు. నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు ఫిబ్రవరి 03నుండి 5 వరకు అలాగే ఫిబ్రవరి 9 నుండి 12 వరకు జిల్లా స్థాయి, ఫిబ్రవరి 20 నుండి 23వ తేదీల వరకు రాష్ట్ర స్థాయిలో నియోజకవర్గ స్థాయిలోని క్రీడా పోటీలను జిల్లా రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్నట్లు తహసీల్దార్ వీర భద్ర నాయక్, ఎంఈఓ, ఎస్ ఐ కె. వెంకటేష్ లు తెలియజేశారు. ఈ క్రీడా పోటీలలో బాలికలు, బాలుర విభాగాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వయసుతో నిమిత్తం లేకుండా ఇతరులు కూడా ఈ క్రీడలలో పాల్గొనవచ్చని తెలిపారు. గ్రామ, మండలం, జోనల్, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో నిర్వహణకు రెవిన్యూ, పోలీస్, విద్యాశాఖ, క్రీడా శాఖ అధికారుల పర్యవేక్షణలో క్రీడాకారులకు అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలియజేశారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- మణుగూరులో ఫ్రైడే డ్రైడేను పర్యవేక్షించిన డిప్యూటీ డీఎం అండ్ హెచ్వో డాక్టర్ శ్రీధర్**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 16 :



మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల శివలింగాపురం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ శ్రీధర్ పాల్గొని గ్రామస్తులతో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని ,దోమ తెరలు ఉపయోగించాలని సూచించారు. అనంతరం ఆశా కార్యకర్తల సర్వే ను పరిశీలించి తగు సూచనలు చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అటెండెన్స్, వ్యాక్సిన్ ఐఎల్ఆర్ రూమ్ను, లాబ్ , లేబర్ రూమ్, వార్డు లను, ఆయుష్ క్లినిక్ రూమ్ ను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్ , డాక్టర్ శివ కుమార్, డాక్టర్ పావని, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫోటోలతో కూడిన తుది పోలింగ్ స్టేషన్ల వార్డుల వారి ఓటర్ల జాబితా విడుదల

**కల్లూరు, జనవరి 16, ప్రభాతవార్త:** కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఎం. రామచంద్రరావు శుక్రవారం ముసాయిదా ఓటర్ల ఫోటోలతో కూడిన తుది పోలింగ్ స్టేషన్స్ అదే విదంగా వార్డుల వారి జాబితాను



అధికారికంగా విడుదల చేశారు. ఈ జాబితా ప్రకారం మున్సిపాలిటీ పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్య 18,866గా నమోదు కాగా, ఓటర్ల వివరాలను పారదర్శకంగా వెల్లడించడమే లక్ష ్యంగా, ఓటర్ల జాబితాలో వచ్చినటువంటి అభ్యంతరాలను పరిశీలించి ఈ ముసాయిదాను సిద్ధం చేసినట్లు అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు , 40 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా ఓటర్ల వివరములు మొత్తం 18,866 ఓటర్లలో మహిళలు 9,785 మంది ఉండగా, పురుష ఓటర్ల సంఖ్య 9,081గా తెలపటం జరిగింది. ప్రకటన వెలువడిలో మున్సిపల్ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, వార్డ్ ఆఫీసర్స్ , కంప్యూటర్ ఆపరేటర్స్, బిల్ కలెక్టర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా పీవీ కాలనీ నుంచి ఆర్టీసీ బస్ సర్వీస్‌లు నడపాలి

**– మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 16:



మణుగూరు మండలంలో సమితి సింగారం ప్రధాన రహదారి వెంబడి రోడ్డు విస్తరణ పనుల వల్ల పీవీ కాలనీ మీదుగా నడిచే బస్సు సర్వీసులను నిలుపుదల చేశారని దారి మళ్లింపు చర్యలు చేపట్టి పీవీ కాలనీవాసుల కోసం జీఎం ఆఫీస్ మీదుగా ఆర్టీసీ బస్సు సర్వీసులను నడపాలని మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు కోరారు. ఆయన శుక్రవారం మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్యామ్ సుందర్ కలిసి ముఖ్యం గా మహిళా ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు వివరించి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడచిన నెల రోజులుగా రోడ్డు విస్తరణ పనుల పేరిట పీవీ కాలనీ ఏరియాకు బస్ సర్వీస్ లు నిలుపుదల చేయడం తో కార్మికులు, మహిళలు, వృద్ధులు, చిన్నరులు ఎన్నో అవస్థలు పడుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

## కమ్యూనిస్టులు ఐక్యం కావాలి

### సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్ పిలుపు

*నేలకొండపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:*

కమ్యూనిస్టులు ఐక్యం కావాల్సిన అవసరం ఉందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్ పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో కర్నాటి భానుప్రసాద్ మాట్లాడుతూ దేశంలో ఉన్న కమ్యూనిస్టులు అంతా



ఒకే తాటి పై రావాల్సిన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. వందేళ్లు ను పూర్తి చేసుకున్న సీపీఐ ఖమ్మం నగరంలో ఈ నెల 18 వ తేదీన బహిరంగ సభ ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సభ కమ్యూనిస్టులను ఒకే గొడుగు కిందకు, వచ్చే విధంగా కార్యచరణ వేదికగా నిలుస్తుందని అన్నారు. ఖమ్మం సభకు నేలకొండపల్లి నుంచి భారీ ఎత్తున తరలి వెళ్లనున్నట్లు ఆయన చెప్పారు. సిపిఐ జాతీయ నాయకుల వేషదారణ, డప్పు వాయిద్యాలతో 3 కిలోమీటర్ల వరకు ప్రదర్శన చేయనున్నట్లు చెప్పారు. 3 వేల మందితో పెద్ద ఎత్తున ర్యాలీ చేస్తున్నట్లు చెప్పారు. వామపక్షాలు ఏకతాటి పై రానున్నట్లు తెలిపారు. ఖమ్మం సభకు అన్ని ఎర్ర జెండా పార్టీలను అహ్వానిస్తున్నట్లు ఆయన చెప్పారు. బహిరంగ సభ, ప్రదర్శనను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, నాయకులు అనంతు పుల్లయ్య, కాశబోయిన అయోధ్య, యలగాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఊరూర సంక్రాంత్రి సంబురాలు

*నేలకొండపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:*

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం నేలకొండపల్లి మండలం నందు గ్రామాలలో ఘనంగా సంక్రాంత్రి సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సంక్రాంత్రి పండుగను పురష్కరించుకుని పలు



గ్రామాలలో ముగ్గుల పోటీలు విజయవంతంగా నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మంగాపురతండా గ్రామంలో గిరిజనలు నృత్యాలతో ఆటా, పాటలతో సందడి చేశారు. ముగ్గుల పోటి విజేతలకు మంగాపురంతండా గ్రామ సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సొసైటీ మాజీ చైర్మన్ బాలాజీ, నాయకులు గోబ్రియా నాయక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కనుమ పండుగ సందర్భంగా రైతులు పశువులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## 20న ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం

*గూడూరు, జనవరి 16, ప్రభాతవార్త*

గూడూరు ఎక్సైజ్ స్టేషన్ ప్రాంగణంలో వాహనాల బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు సిఐ భిక్షపతి తెలిపారు. వివిధ కేసుల్లో సీజ్ చేసిన 32 ద్విచక్రవాహనాలను వేలం వేయనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు స్వయంగా వాహనాలను చూసుకొని వేలానికి హాజరు కావాలన్నారు. పాల్గొనేవారు వాహనం ధరలో సగం మొత్తాన్ని వేలానికి ముందు డిపాజిట్ చేయాలని తెలిపారు. విడివిడిగా వాహనాలను వేలం వేయడం జరుగుతుందని, ఈ ప్రక్రియ ఆరోజు ఉదయం 10 గంటలకు జిల్లా ఎక్సైజ్ అధికారి సమక్షంలో జరుగుతుందని సిఐ తెలిపారు

## జాతీయ స్థాయి మాడ్రన్ కబడ్డీ పోటీలకు న్యాయ నిర్ణేతగా పగిళ్ల రామకృష్ణ ఎంపి

*కామేపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:*

కామేపల్లి కి చెందిన వ్యాయామ ఉపాధ్యా యుడు పగిళ్ల రామకృష్ణ జాతీయ స్థాయి లో నిర్వహించే మాడ్రన్ కబడ్డీ పోటీలకు న్యాయ నిర్ణేతగా శుక్రవారం ఎంపికయ్యా రు.ఖమ్మం సెంట్ జోసెఫ్ హై స్కూల్ గుట్ట ల బజారులో వ్యాయామ ఉపాధ్యాయుడి గా పని చేస్తున్న రామకృష్ణ జాతీయ



సీని యర్ మోడరన్ కబడ్డీ పోటీలకు న్యాయ నిర్ణీతగా ఎంపిక అయ్యారని మోడరన్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు కుంభం రామ్ రెడ్డి,తెలంగాణ మోడ్రన్ కబడ్డీ జనరల్ సెక్రెటరీ తిరుపతి తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ మాడ్రన్ కబడ్డీ జనరల్ సెక్రెటరీ మాట్లాడు తూ గత సంవత్సరం డిసెంబర్ లో కామే పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వ హించిన సీనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో అత్యుత్తమ న్యాయ నిర్ణేతగా వ్యవహరించి జాతీయ పోటీలకు అర్హత సాధించారు.వీరు జాతీ యస్థాయి సీనియ ర్ మోడరన్ కబడ్డీ పోటీలు ఈనెల 15 నుంచి 18 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రకాశం జిల్లా సింగరాయకొండ లో జరిగే పోటీలకు న్యాయ నిర్ణేతగా నియమి తుడయ్యాడని మోడ్రన్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు కుంభం రామ్ రెడ్డి,తెలంగాణ మడ్రాన్ కబడ్డీ కార్యదర్శి ఆరే.తిరుపతి తెలిపారు. రామకృష్ణ న్యాయ నిర్ణేతగా ఎంపిక కావడం పట్ల కబడ్డీ క్రీడాకారులు,క్రీడాభి మానులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, అధికారులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవేపై సవారి వైరా నుంచి ఏపీలోని జంగారెడ్డిగూడెం వరకు అనుమతి

*వైరా పట్టణం జనవరి 16 ప్రభాతవార్త*

ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే ఇంకొన్ని చోట్ల పెండింగ్ ఉన్న చాలా ప్రాంతాల్లో మాత్రం రహదారి సిద్ధమైంది ఈ నేపధ్యయన హైదరాబాదు నుండి స్వగ్రామాలకు వెళ్తున్న ఏపీ వాసులు పలువురు ఈ రహదారులు ఎంచుకున్నారు హైదరాబాదు నుంచి సూర్యాపేట మీదగా వాహనాలు ఖమ్మం మీదుగా మళ్లిస్తుండడంతో వైరా సమీప న సోమవారం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవేపై చేరుకుంటున్నారు వైరా నుంచి జంగారెడ్డిగూడెం వరకు ఎన్ హెచ్ ఏ ఐ అధికారులు అనుమతి ఇవ్వడంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు సాగుతున్నారు 162.10 కి మీ నిడివితో నిర్మాణం ఖమ్మం నుంచి ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి వరకు యాక్సెస్ కంట్రోల్ గ్రీన్ ఫీల్డ్ రహదారిని నిర్మిస్తున్నారు 162.10 కిలోమీటర్ల కాగా ఖమ్మం జిల్లాలో సుమారు105 కిలోమీటర్ల ఉంది అయితే ఖమ్మం సమీపాన మున్నేరుపై వంతెన ధంసలాపురం వద్ద రైల్వే లైన్ పై బ్రిడ్జి నిర్మాణం పనులు జరుగుతున్నాయి మిగతా చోట్ల రహదారి డివైడర్లు నిర్మాణం పూర్తి కావడంతో ఇతర పనులు కూడా త్వరగా పూర్తి చేసి ఒకటి రెండు నెలల్లో అందుబాటుకు తీసుకురానున్నారు. రద్దీ కారణంగా మళ్లింపు ఏపీలోని సంక్రాంతి పండుగ ఘనంగా జరుపుకునే అక్కడ ప్రజలు హైదరాబాదు నుంచి వేలాదిగా బయలుదేరారు ఈ మేరకు సూర్యాపేట మీదగా వెళ్లే రహదారిపై రద్దీ పెరగడంతో అక్కడ పోలీసులు ఏపీలోనిపలు ప్రాంతాల వారికి సంబంధించి మీదుగా వెళ్లాలని సూచిస్తున్నారు దీంతో సూర్యాపేట మీదగా ఖమ్మం చేరుకుంటున్న వాహనాదారులు బైపాస్ పైనుంచి వైరాకు చేరుకొని మండలంలోని సోమవారం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే కి చేరుతూ వెళుతున్నారు. గత మూడు రోజులుగా భారీ సంఖ్యలో వాహనదారులు గ్రీన్ ఫీల్డ్ హైవేలో వైరా నుంచి జంగారెడ్డిగూడెం వరకు వెళుతున్నాయి హైవేపై అధికారికంగా ప్రారంభం కాకపోవడంతో టోల్గేట్ కూడా లేనందున ప్రయాణాలు సాఫీగా సాగుతున్నాయి. ఇది ఇలా ఉండగా గ్రీన్ ఫీల్డ్ హైవేపై వైరా సమీపంలో అవగాహన లేని వాహనదారులు ఎదురుగా రావడంతో ఈరోజు ఉదయం ఏడు గంటల ప్రాంతంలో ట్యాంకర్ ను ఢీకొట్టడంతో వెనకనుంచి వచ్చిన ఐదు కారులు ధ్వంసం అయ్యాయి కొంతమంది ప్రయాణికులకు స్వల్ప గాయాలు య్యాయి. గ్రీన్ ఫీల్డ్ హైవే పై సిగ్నల్ లేకపోవడం వల్ల కూడా వాహనదారులు ఇబ్బందులకు గురి అయ్యారు






## శిథిలావస్థలో రాజారం ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ.

**విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదం.!**

**కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గాడితప్పిన విద్యా,వైద్య వ్యవస్థలు:బాలకృష్ణ గౌడ్.**

*తిరుమలాయపాలెం,జనవరి16(ప్రభాత వార్త)*

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత రాష్ట్ర వ్యాప్తంగా విద్యా,వైద్య వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు రంగాపురం బాలకృష్ణ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.మండల పరిధిలోని రాజారం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల ప్రహరీ గోడ శిథిలావస్థకు చేరిందని, దీనివల్ల విద్యార్థులకు భద్రత లేకుండా



పోయిందని అన్నారు.ఈ గోడ ఎప్పుడు కూలుతుందో అని విద్యార్థులు, ఉపాధ్యాయులు భయం భయంగా గడుపుతున్నారని తెలిపాడు.ఈ ప్రహరీగోడను నిర్మించి దాదాపు 20 సంవత్సరాల పైనే అవుతుంద న్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత రాష్ట్ర వ్యాప్తంగా విద్యా,వైద్య వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని ఆయన ఆరోపణ చేశారు. ప్రాభుత్య పాఠశాలలో కనీస మోలిక సదుపాయాల కొరత,నిధులు సకాలంలో అందక పోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నా యన్నారు. దీనివల్ల పాఠశాల నిర్వహణకు ఇబ్బందులు కలుగుతున్నాయని, విద్యార్థులు సుర క్షి తంగా చదువుకోవాలంటే తక్షణ మరమ్మతులు, పునర్నిర్మా ణా లు అవసరం అని గ్రామస్థులు, విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్న, ఈ ప్రభుత్వానికి పట్టింపు లేదన్నారు.జిల్లా, మండలాల్లో వైద్య వ్యవస్థ,ముఖ్యంగా పల్లె దవా ఖాన వైద్య అధికారుల సమయపాలనపై అనేక ఆరోపణలు వస్తున్నప్పటికీ, అధికారుల పర్యవేక్షణ కరువైందని వారు హెద్దేవ చేశారు.తక్షణమే అధికారులు చొరవ తీసుకొని రాజారం పాఠశాల ప్రహరీ గోడను నిర్మాణం చేయాలని,లేకుంటే విద్యార్థులకు జరగరాని నష్టం జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని,అలాగే మండల పరిధిలోని వైద్య సేవలపై అధికారుల పర్యవేక్షణ ఎంతో అవసరమని బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ గౌడ్ ప్రభుత్వాధికారులకు విజ్ఞప్తి చేశారు.

## నాచారం శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి దేవాలయం నూతన ఈవోగా వి.ఎ ల్.వి.వెం కటరావు నియామకం.

*ఏన్కూరు,జనవరి 16, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని రేపల్లెవాడనాచారం..గ్రామాల మధ్య వీరభద్రుని స్వామి గుట్టపై వెలిసిన శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి దేవాలయం నూతన కార్య ని ర్వహణాధికారిగా(ఈ.వో)వి.ఎల్.వి.వెంకటరావును నియమిం చారు.ఈ మేర కు ఎండోమెంట్ కార్యాలయం నుండి ఉత్తర్వులు రావడంతో నూతనంగా ని యమతులైన వెంకటరావు బాధ్యతలు తీసుకున్నారు.గతంలో భద్రాద్రి..కొత్త గూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని పాపకొల్లు గ్రామంలోని శి వాలయం ఈవోగా వెంకటరావు బాధ్యతలు చేపట్టారు.అక్కడ నుంచి బదిలీ పై మండల పరిధిలోని నాచారం గ్రామంలోని శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి దేవాలయం ఈవోగా జాయిన్ కావడం జరిగింది.గతంలో అద్భుత శ్రీ వెంకటే శ్వర స్వామి ఈవోగా బాధ్యతలు చేపట్టిన శేషయ్య భద్రాచలం ప్రాంతానికి బ దిలీపై



వెళ్లారు.ఖమ్మం జిల్లాలోని ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం శ్రీ అద్భుత వెంక టేశ్వర స్వామి దేవాలయం నూతన ఈవోగా బాధ్యతలు చేపట్టిన సందర్భం గా వి.ఎల్.వి వెంకటరావు మాట్లాడుతూ..అద్భుత శ్రీ వెంకటేశ్వర స్వామి దే వాలయం అభి వృద్ధి కోసం శాయ శక్తులుగా తన వంతు కృషి చేస్తానని ఆ యన తెలిపారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లపై మంత్రి పొంగులేటి సమీక్ష

**ప్రభాతవార్త ఖమ్మం రూరల్:**

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈనెల 18న ఖమ్మం రానున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటిశ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి నర్సింగ్ కళాశాల వద్ద జిల్లా ఇంచార్జి కలెక్టర్ పి.శ్రీజ,సీపీ సునీల్ దత్,అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డితో కలిసి శుక్రవారం ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ముఖ్యమంత్రి 18న ఉదయం10.30 నుంచి 11 గంటల మధ్య మద్దులపల్లిలో ల్యాండ్ అవుతారన్నారు. హెలీ ప్యాడ్ నుంచి పైలాన్ వరకు నడక మార్గంలో వస్తారని అక్కడ గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయాలన్నారు.పైలాన్‌కు అవసరమైన అలంకరణ పనులు పూర్తి చేయాలన్నారు.జేఎన్టీయూ కళాశాల భవన నిర్మాణం,మున్నేరు నుంచి పాలేరు లింక్ కెనాల్ శంకు స్థాపన,మద్దులపల్లి మార్కెట్ యార్డు,కూసుమంచి వద్ద నిర్మించబోయే 100 పడకల ఏరియా ఆసుపత్రి ప్రారంభోత్సవ పైలాన్ ఆవిష్కరణ,ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జికలెక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ...పైలాన్ వద్ద భూమి పూజ నిర్వహించి సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు.హెలీ ప్యాడ్ వద్ద వీవీఐపీలు, మంత్రులు,సీఎం కాన్వాయ్ వాహనాలు మాత్రమే అనుమతించడం జరగుతుందన్నారు.ప్రజా ప్రతినిధుల వాహనాల పార్కింగ్ సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసినట్లు మంత్రికి



వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ అభివృద్ధి నా బాధ్యత: మంత్రి పొంగులేటి

**ప్రభాతవార్త ఖమ్మం రూరల్:**

మున్సిపాలిటీ అభివృద్ధి చేయడం నా బాధ్యతని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని టీసీవీ రెడ్డి పంక్షన్ హాల్లో శుక్రవారం ఈటీపీడబ్ల్యూఏ అధ్వర్యంలో అభివృద్ధి కోసం ఉద్యోగుల సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రిమాట్లాడుతూ ఏడాదిన్నర కాలంలో మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.మున్సిపాలిటీ అభివృద్ధి నిధుల నుంచి ఇప్పటికే కొన్ని కాలనీలో సీసీరోడ్లకు శంకుస్థాపనలు చేశామన్నారు.మరికొన్ని పనులు టెండర్ ప్రక్రియలో ఉన్నాయని తెలిపారు. స్థానిక సమస్యలపై ఉద్యోగులందరూ కలిసి సమావేశం ఏర్పాటు చేసుకోవడంఅభినందనీయం అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీల్లో ఉద్యోగులు ఉన్నారన్నారు.కాలనీల్లోని సమస్యల పరిష్కారం కోసమే ఉద్యోగులు ఏకం కావడం మంచి పరిణామం అన్నారు.ప్రధాన సమస్యలైన రోడ్లు, డ్రైనేజీ,



విద్యుత్తు స్థంబాలు, రైతు బజారు,చిన్నపిల్లల పార్కు, స్టేడియం,మినీ బస్టాండ్, వాకింగ్ ట్రాక్,లైబ్రరీ,జిమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉద్యోగులు నా దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను దశలవారీగా తప్పకుండా పరిష్కరిస్తానని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస రావు,సంఘంఅధ్యక్షుడు వై.విజయ్, ప్రధాన కార్యదర్శి యర్రమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డిపిఎల్ క్రికెట్ కప్ పినపాక మండల ఉపాధ్యాయుల కైవసం

## - విజేతలకు బహుమతులు అందజేసిన ఎస్సై సురేష్

**పినపాక ప్రభాతవార్త:** పినపాక మండలం దుగినేపల్లి గ్రామపంచాయతీ వేదికగా దుగినేపల్లి గ్రామ యువత ఆధ్వర్యంలో గత 8రోజులుగా పినపాక, కరకగూడెం,మంగపేట మండలాల నుండి వచ్చిన ఔత్సాహిక క్రికెట్ క్రీడాకారులకు, ప్రత్యేక అతిథులుగా వచ్చిన కాటాపురం గ్రామ క్రికెట్ క్రీడాకారులకు నిర్వహించిన పోటీలో సుమారు 30 టీములు పాల్గొన్నాయి. ప్రతిరోజు అధ్యంతం ఉత్కంఠగా సాగిన ఈ డిపిఎల్ క్రికెట్ కప్ టోర్నీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది దుగినేపల్లి ప్రభుత్వ ఉపాధ్యాయుడైన రాఘవ(దుగినేపల్లి పాఠశాల తెలుగు పండిట్).తన ఆటతీరుతో ప్రతి ఒక్క క్రికెట్ మ్యాచ్ లో తన ప్రత్యేకతను చాటుతూ ఈ టోర్నీ మొత్తం మీద బెస్ట్ బౌలర్,బెస్ట్ బ్యాట్స్ మెన్ గా రాఘవ గుర్తింపు పొందాడు.మొదటి బహుమతి విన్నర్ ట్రోఫీ విజేతలు పినపాక మండల ఉపాధ్యాయులు,దుగినేపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు.ద్వితీయ బహుమతి 10వేలు రన్నర్ ట్రోఫీ ని కాటాపురం గ్రామ యువకులు గెలుచుకున్నారు. మొదటి బహుమతి 20 వేలు నగదు దుగినేపల్లి గ్రామ పెద్దలు, ద్వితీయ బహుమతి 10 వేల నగదు కందిమల్ల బుచ్చి లింగయ్య అందజేశారు. మొదటి బహుమతి విన్నర్ విజేతలకు బత్తుల నందకుమార్



ట్రోఫీ అందజేశారు.ఆకుల సందీప్ రాజ్ ద్వితీయ బహుమతి రన్నర్ విజేతలకు ట్రోఫీ అందజేశారు.విజేతలకు ఇ బయ్యారం ఎస్ఐ సురేష్ బహుమతులు అందజేశారు. డిపిఎల్ సీజన్ వన్ ని విజయవంతం చేసిన మేనేజ్మెంట్ టీం ఉగ్గే సురేష్ ,అల్లి నరేష్, చీమల వంశి కి, క్రికెట్ టోర్నమెంట్ కి వ్యాఖ్యాతగా ఉన్న ఎడ్ల నాగేందర్, బోడ ఏడుకొండలు, పోకల నరేష్, ఎంపైర్ ఉగ్గే సురేష్ ,బిల్లం ప్రసాద్ రావు, చీమల వికాస్ ,ఎడ్ల నాగేందర్‌కి టోర్నీ నిర్వాహకులు, క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు.

# పోలింగ్ స్టేషన్‌ల తుది జాబితా విడుదల చేసిన కమిషనర్

## - అభ్యంతరాలు ఉంటె తెలియజేయండి

**కొత్తగూడెం, జనవరి 16 ప్రభాతవార్త:**

తెలంగాణ మున్సిపాలిటీల చట్టం 2019లోని సెక్షన్ 11 మరియు 12 ప్రకారం, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా, నగరపాలక సంస్థ, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని 60 డివిజన్ లకు సంభందించిన 201 పోలింగ్ స్టేషన్ ల తుది జాబితా (డివిజన్ వారిగా) విడుదల చేసినట్లు కమిషనర్ సుజాత చెప్పారు. ఈమేరకు శుక్రవారం ప్రచురించడం జరిగినదని తెలియజేయడమైనది. ఈ పోలింగ్ స్టేషన్ ల తుది జాబితా నగరపాలక సంస్థ కొత్తగూడెం కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, రెవిన్యూ డివిజినల్ కార్యాలయం,



అదనపు కలెక్టర్ కార్యాలయములో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈమేరకు సిబ్బందికి సూచనలు చేసారు.

# ఆంధ్రాకు తరలి వెళ్లిన పందెం రాయుళ్లు...

## - గాలి పీల్చుకున్న పోలీసులు....

## - ఫలించిన డోన్ కెమెరాల ప్రయత్నం.....

**సత్తుపల్లి జనవరి 16 ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రాంతంలో కోడిపందాలు పేకాట లోన బయట గ్యాంబ్లింగ్ లాంటి వాటికి అనుమతులు లేకపోయేటప్పటికి సరిహద్దుల్లో ఉన్న ఆంధ్ర ప్రాంతాలకు తెలంగాణ కు చెందిన పందెం రాయుళ్లు తరలివెళ్లారు. హిందువుల సంస్కృతి సంప్రదాయాల్లో సంక్రాంతి పండుగకు ప్రత్యేకత ఉంది. ఈ పండగ మూడు రోజులు కోడిపందాలు పేకాట లాంటివాటికి ప్రాధాన్యతీస్తుంటారు. వీటికి తెలంగాణలోని పోలీస్ శాఖ సంక్రాంతి పండక్కు ముందు నుంచే నిషేధం విధించి గ్రామీణ ప్రాంతాల్లో పోలీసులు నిఘ ముమ్మరం చేయడంతో ఈ ప్రాంతాలుఆంధ్ర సరిహద్దుల్లో ఉండటంతో పండగ మూడు రోజులు ఆంధ్ర లోని జరుగుతున్న కోడిపందాలకు పందెం రాయుళ్లు వెళ్లి ఆనందంగా గడుపుకున్నారు.

## - పందాలలో లక్షల్లో చేతులు మారాయి...



సత్తుపల్లి ఏరియా ఆంధ్ర సరిహద్దు ప్రాంతం కావడంతో ఈ ప్రాంతం నుంచి పందెం రాయుళ్లు పెద్ద ఎత్తున ఆంధ్ర లోని కోడిపందాల బిర్రుల్లో నడిచే పందాలుకు తరలి వెళ్లారు. ఆంధ్ర సరిహద్దుల్లోని చింతంపల్లి, రాఘవపురం, శ్రీనివాసపురం, జనార్ధన వరం, కాకర్ల, కోయిలంపాడు, మీర్జాపూర్, తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున నిర్వహించిన కోడిపందాలుకు తెలంగాణ ప్రాంతం నుంచి తరలి వెళ్లారు. ఈ పందెం బిర్రులలో కోడిపందాలు, పేకాట, గుండాట, లోన బయట, గ్యాంలింగు, లాంటి ఆటలు నిర్వాహకులు ఏర్పాటు చేయటంతో పెద్ద ఎత్తున హాజరై ఈ ఆటల్లోలక్షల రూపాయలు చేతులు మారాయి.

## - గాలి పీల్చుకున్న పోలీసులు....

ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన సత్తుపల్లి ఏరియాలో కోడిపందాలు , పేకాటలాంటి కార్యకలాపాలకు పాల్పడకుండా పోలీసులు కట్టడి చేసినివారించగలిగారు. సంక్రాంతి పండగ మూడు రోజులు గ్రామాల్లో కోడిపందాలు , పేకాట, జూధాలు లాంటి కార్యకలాపాలు జరక్కుండా నివారించడానికి ఖమ్మం సీపీ సునీల్ దత్ ఆదేశాలు మేరకు కల్లూరు ఏసిపి



వసుంధర యాదవ్ ఐపిఎస్ పర్యవేక్షణలో సీఐ తుమ్మలపల్లి శ్రీహరి ఆధ్వర్యంలో తన సిబ్బంది తో గతవారం రోజుల నుండిగ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించి అయ ప్రాంతాల్లోని పందెం రాయుళ్లకు హెచ్చరికలు జారీ చేసి నివారించడంలో పోలీసులు సఫలమయ్యారు. డ్రోన్ కెమెరాల సహాయంతో ఆంధ్ర సరిహద్దు ప్రాంతాలైన గంగారం, కిస్టాపురం, తుంబూరు, సదాశివునిపాలెం, గ్రామాలతోపాటుయాతాలకుంట ,కిష్టారం అడవుల్లో సైతం ఈ డోన్ కెమెరాలసహాయంతో సీఐ శ్రీహరి తనసిబ్బందితో నిఘా కట్టుదిట్టం చేసి నివారించగలిగారు.

# ఘనంగా మకర సంక్రాంతి..కనుమ వేడుకలు

**సంక్రాంతి అంటే..సాంస్కృతి..సంప్రదాయాలకు మేళవింపు.**

**ఇళ్ల ముంగిట్లలో రంగురంగుల ముత్యాల ముగ్గులు.**

**సూర్యుడు మకర రాశిలోకి సంక్రమణమే సంక్రాంతి పండుగ.**

**కనుమ పండుగనాడు రైతన్నలు ఆవులు..**

**ఎద్దులతో ఉన్న అనుబంధం.**

*ఏన్కూరు,జనవరి 16, ప్రభాతవార్త :*

సంక్రాంతి..కనుమ పండుగ వేడుకలను మండల ప్రజలు ఘనంగా నిర్వహిం చారు.ఇంటికి వచ్చే పాడి పంటలు..కమ్మనైన పిండివంటలు..చలికాచే భోగి మంట లు..సంతోషంగా కొత్తజంటలు..ఏటేటా సంక్రాంతి..ఇంటింటా సరికొత్త కాంతి అని సంక్రాంతి గురించి వివరించాడో కవి..సంక్రాంతి వచ్చిందంటే చా లు..చిన్న..పెద్ద అనే తేడా లేకుండా అందరిలో ఉన్న సంతోషం తోనికిసలాడు తుంది.ఇంటికి వచ్చిన పంటలతో రైతుల ఇళ్లు కళకళలాడుతూ..అల్లుళ్లు..ఆ డపడుచులతో సందడిగా మారాయి.భోగి పండ్లు చిన్నారులపై పోసి పెద్దలు దీవి స్తుంటే..పట్టు పరికిణిలు కట్టి తెలుగింటి ఆడపడుచులు..యువకులు బి జీగా గడిపినారు.మకర సంక్రాంతి పండుగ అంటేనే..సాంస్కృతి సంప్రదాయా ల మేళవింపు.వెలుగులు చేర్చుకోవడానికి చేసే పయనం అని అర్థం.సూర్యు డు మకర రాశిలోకి ప్రవేశించే ఈనాటి నుంచి చలి పారద్రోలే..వెచ్చని వెలుగు లు స్వాగతం పలుకుతాయి.మకర సంక్రాంతి రోజు సూర్యోదయం ముందే ని ద్రలేచి నదిస్నానం ఆచరించారు.తొలిరోజు భోగి..రెండవ రోజు మకర సంక్రాం తి..మూడవరోజు కనుమ..పండుగను నిర్వహించారు.ఇళ్ల ముంగిట్లలో రం గురంగుల ముత్యాల ముగ్గులు..ఆకాశంలో ఎగిరిన గాలి పతాంగులు..హరి దాసుల కీర్తనలు..గంగిరెద్దుల విన్యాసాలు. .సకినాలు..కారపూస..పులిహారం గుమగుమలు..ఆడపడుచులు..చిన్నారుల సందడి..ఆటపాటలు..జ్ఞాపకాలు ఆనందాలు..బంధుమిత్రుల కోలహాలం..దేవాలయాలలో స్వామివార్లకువిశేష పూజలు..అర్చనలు వెరసి మండలం అంతటా సంక్రాంతి మయమైంది.ప్రత్య క్ష దైవం సూర్య భగవానుడు..మకర రాశిలోకి ప్రవేశించడంతో ఉత్తరాయణ పుణ్యకాలం



ప్రారంభమైనది.సూర్యుడు మకర రాశిలోకి సంక్రమణమే సంక్రాం తి పండుగగా ఏనుకూరు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రజలు ఆనం ద ఉత్స వాలతో జరుపుకున్నారు.సంక్రాంతి పండుగకు ముందు వచ్చే భోగి.. పండుగను వైభవంగా నిర్వహించుకోగా..సంక్రాంతి తర్వాత రోజు వచ్చే కను మ పండుగను ప్రజలు జరుపుకున్నారు.సంక్రాంతిపండుగ సందర్భముగా వా డ వాడలా పలు సంస్థలు నిర్వహించిన ముగ్గుల పోటీలు..నూతన శోభనుతె చ్చిపెట్టాయి.ధనుర్మాస ఉత్స వాలలో భాగంగా..పలు దేవాలయాలలో గోదా.. రంగ నాథుల స్వామివారి కళ్యాణాన్ని వేద పండితులు నిర్వహిం చారు.దేవా లయాలలో భక్తులు తమ తమ ఇష్టదైవాలను దర్శించుకొని..విశేష పూజలు చేసి తరించారు.దీంతో ఆలయాలలో భక్తులతో కిటకిట లాడాయి.తెల్లవారు జామునే నిద్రలేచి పవిత్ర స్నానాలు ఆచరించి..వాకిట్లో సూర్యరథంతో రంగు రంగుల రంగవల్లులు వేసి..ఇళ్లకు మామిడితోరణాలు..కొబ్బరి మట్టలతో అం దంగా అలంకరించారు.తమ తమ ఇష్టదైవాలను దీపారాధనలతో పూజించా రు.కుటుంబ సభ్యులు తమ తమ బంధుమిత్రులతో కలిసి రుచికరమైన వం టలను ఆరగించి..ఆనందోత్స వాలతో గడిపారు.తమ తమ ఇళ్లల్లో బొమ్మల కొలువులు నిర్వహించి..ముత్తయిదువులు..పేరంటాలతో వాయినాలను పర స్పరం ఇచ్చిపుచ్చుకున్నారు..దేవతల పగటి కాలంగా చెప్పుకునే ఈ ఉత్తరా యన పుణ్య కాలంలో సూర్యభగవానుడిని ఆరాధించి లోక బాంధవుడు అ నుగ్రహానికి పాత్రులయ్యారు.రైతులు వారి పశువులను..ఇంటి కుటుంబ స భ్యులతో ఒకరిగా చూసుకుంటారు.పశువులు సంవత్సరం అంతా ఎంతో స హాయం చేస్తాయి.కనుమ పండుగనాడు..రైతన్నలు ఆవులు..ఎద్దులతో తమ



కున్న అనుబంధాన్ని చాటుకున్నారు.ఉదయమే ఇండ్ల వద్ద పశువులను శుభ్ర ముగా కడిగి..నుదుట పసుపు..కుంకుమలతో బొట్టు పెట్టి..వాటి మెడలో గల గలమనే మువ్వలు పట్టీలు కట్టారు.వాటికొమ్ములకు కూడా ప్రత్యేకంగా రంగు లు వేసి అలంకరించారు.తర్వాత వాటికి హారతి ఇచ్చి పూజలు చేశారు.కొత్త ధాన్యంతో వండిన పొంగలిని వాటికి తినిపించారు.వ్యవసాయ పనిముట్లకు పసుపు..కుంకములతో అలంకరించి పూజలు చేశారు.

## ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి**

*కారేపల్లి : జనవరి 16 ప్రభాత వార్త*

ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గురువారం కారేపల్లి మండల మాణిక్యారంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అమరజీవి కామ్రేడ్ రేపాకుల లాలయ్య స్మారకంగా ముగ్గులు, తాడులాగుడు(టగ్గాపోర్), చెంచా ఆట, కుర్చీ ఆట వంటి క్రీడలను



నిర్వహించారు. పోటీల ప్రారంభ సూచికంగా ఐద్వా, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, డివైఎఫ్ఐ జెండాలను ఎగరవేసినారు. ఈసందర్భంగా ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావులు మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఈనెల 25 నుండి 28 తేదిలలో ఐద్వా 14 వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. మహిళల హక్కుల, సమస్యలపై ఐద్వా నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. సమాజంలో సగ భాగం ఉన్న మహిళలు తమ శక్తిని ప్రపంచానికి చాటాలని ఆకాంక్షి ంచారు. ఈకార్యక్రమంలో నాయకులు కరపటి సీతారాములు, వడ్డూరి వీరబాబు, పోతర్ల నాగేశ్వరరావు, మేకల స్వరూపరాణి, టాకూరి లక్షి ్మ, లావణ్య, మోనిక, వార్డు మెంబర్లు అజ్మీర జ్యోతి, భూక్యా విజయ గ్రామ పెద్దలు మేకల వీరన్న, ఈధర చలపతిరావు, రేపాకుల వీరభద్రం, భూసరాజు రామకఅష్ణ ,శ్రీను, జ్యోతిబాస్, అశోక్, రమేష్, రవి, లింగయ్య, ప్రదీప్, వెంకటేష్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అష్టగుర్తిలో ఘనంగా ముగ్గుల పోటీలు

*వైరా రూరల్ జనవరి 16 ప్రభాతవా*

వైరా మండలం అష్ణగుర్తి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా శ్రీ కోదండ రామాలయం ప్రాంగణం నందు ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి చిత్తారు అనంతరాములు జ్ఞాపకార్థం చిత్తారు నాగరాజు, ద్వితీయ బహుమతి చిత్తారు శ్రీ యాన్వి తల్లిదండ్రులు చిత్తారు సిద్దు, శ్రీలత దంపతులు, మూడవ బహుమతి వీరవల్లి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం వారి మేనల్లుడు వెచ్చ నాగేశ్వరరావు స్పాన్సర్ చేశారు. మొదటి బహుమతి గుమ్మా రమ్య, ద్వితీయ బహుమతి గుమ్మా రోషిని, తృతీయ బహుమతి ఎం.కళ్యాణి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, అష్ణగుర్తి సర్పంచ్ కంచర్ల అనిత, ఉప సర్పంచ్



గుమ్మ స్వరూప, సిపిఐ(ఎం) పార్టీ శాఖ కార్యదర్శి చిత్తారు నాగరాజు, సీనియర్ నాయకులు కొణిదెన కోటేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు కందుల ఓంకర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సత్కారం

**హైస్కూల్ అభివృద్ధికి బాసటగా నిలుస్తాం**

**నలుగురు సర్పంచ్ ల హామీ**

*కారేపల్లి జనవరి 16 ప్రభాతవార్త:*

బాజుమల్లాయి గూడెం హై స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణంతోపాటు విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతుల కల్పనకు శాయశక్తులా కృషి చేస్తామని బాజుమల్లాయి గూడెం, చీమల పహాడ్, పాటిమీద గుంపు, నానూ నగర్ తండా సర్పంచ్ లు కోరం కోటమ్మ, మాలోత్ లలిత, గుగులోత్ సుజాత, మాలోత్ విజయ కుమారి హామీ ఇచ్చారుహై స్కూల్ పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం బాజుమల్లాయి హై స్కూల్ లో సర్పంచ్ లకు సుహృద్భావ వాతావరణంలో ఆత్మీయ సత్కారం జరిగింది. హైస్కూల్ పూర్వ విద్యార్థి పోతుల శ్రీధర్ ఇటీవలేసబ్ ఇన్స్ పెక్టర్ హోదా నుంచి సర్కిల్ ఇన్స్ పెక్టర్ గా పదోన్నతి పొందినందుకు గౌరవ సూచకంగా సర్పంచ్ లు, పూర్వ విద్యార్థులు చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ హై స్కూల్ తో పాటు ప్రాథమిక పాఠశాలలో విద్యా బోధన, ప్రమాణాల పెంపు విషయంలో ఆయా పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయుల తో సంప్రదింపులు జరిపి తగు చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. హైస్కూల్ అభివృద్ధికి తీసుకోవాల్సి న చర్యలను వివరించారు. వసతులను కల్పించాలంటే ముందుగా హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య పెంచవలసిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో స్కూల్ అభివృద్ధికి తన వంతుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే రామదాసు అత్యంత సన్నిహితులని పేర్కొంటూ హైస్కూల్ లో వసతుల కల్పనకు తన సహకారం కచ్చితంగా ఉంటుందని హామీ ఇచ్చారు హైస్కూల్ అభివృద్ధికి ఎల్లవేళలా తన అండ దండలు ఉంటాయని వాగ్దానం చేశారు.పూర్వ విద్యార్థి భూక్యా హాస్మీ మాట్లాడుతూ.. విద్యతోనే ప్రతి ఒక్కరి జీవితం, కెరీర్ ఆధార పడి ఉంటాయని నొక్కి చెప్పారు. పిల్లల తల్లిదండ్రుల పైనే తమ చిన్నారుల భవితవ్యం ఆధార పడి ఉందని తెలిపారు. పల్లెల్లో తల్లి దండ్రులు తమ కుటుంబ నిర్వహణకు పిల్లలను పనికి తీసుకు వెళ్లడం బాల కార్మిక చట్టం ప్రకారం నేరమని, అందుకు దూరంగా ఉండాలని హితవు చెప్పారు. ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల స్థాయిలో డ్రాప్ అవుట్ అయిన పిల్లలు చెడు అలవాట్లతో జీవితాన్ని చెడ గుట్టుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా హై స్కూల్ ఉమ్మడి పంచాయతీల సర్పంచ లు డ్రాపవుట్లు పెరగ కుండా విద్యార్థుల తల్లి దండ్రులతో మాట్లాడాలని, నెలలో ఒక వారం హై స్కూల్ పరిధిలోని అన్ని పాఠశాలలను సందర్శించి పిల్లల పురోగతి, ఉపాధ్యాయులు, విద్యార్థుల సాధక బాధకాలు తెలుసుకోవడం సత్ఫలితాలు ఉంటాయన్నారు. మరో పూర్వ విద్యార్థి పోతుల శ్రీధర్ మాట్లాడుతూ.. హైస్కూల్ అభివృద్ధి విషయంలో పూర్వ విద్యార్థులంగా మనమే ముందుకు వచ్చి బాధ్యత తీసుకొని నిధులు సేకరించి పనులు చేపడితే యాదృచ్ఛికంగా ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు చేయూతనిస్తాయని నొక్కి చెప్పారు.నాలుగు గ్రామ పంచాయతీల సర్పంచ్ లను పూర్వ విద్యార్థులు శాలువాలతో సత్కరించారు. పూర్వ విద్యార్థుల సంఘం తరపున సర్పంచ్ లతో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, గుర్రం హరినాథ్, సిలివేరు రమేష్, గుజ్జర్ల పూడి మాధవ రావు, జ్యోతుల సోమయ్య, తాటికొండ రాణి, పాటి కిష్టయ్య, మంద అమృతరావు, దుద్దుకూరి సుమంత్, కల్లోజి సాల్మన్ ప్రభృతులు పాల్గొన్నారు.

